

వచ్చే కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేస్తాం


సంపుటి : 03 సంచిక : 320 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 04-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 'ఇక సమయం వచ్చింది'.. భారత్ మద్దతు కోరిన బలూచ్ ప్రతినిధి

విదేశాంగ మంత్రి జైశంకర్‌కు బలూచ్ నేత మీర్ యార్ బలూచ్ బహిరంగ లేఖ

బలూచిస్థాన్‌లో కొద్ది నెలల్లో చైనా సైన్యాన్ని మోహరిస్తారని హెచ్చరిక

పాకిస్థాన్ అణచివేతకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బలూచ్ మానవ హక్కుల నేత మీర్ యార్ బలూచ్, భారత విదేశాంగ మిగతా 2లో

## వెనెజువెలాలో భారీ పేలుళ్లు

డ్రగ్స్ అక్రమ రవాణా విషయంలో అమెరికా కొంతకాలంగా వెనెజువెలా లక్ష్యంగా పలు హెచ్చరికలు చేసింది.

ఈ క్రమంలో ఆ దేశ రాజధాని కరాకస్ లో భారీ పేళ్లు చోటుచేసుకున్నాయి.



డ్రగ్స్ అక్రమ రవాణా విషయంలో అమెరికా కొంతకాలంగా వెనెజువెలా లక్ష్యంగా పలు హెచ్చరికలు చేసింది. ఈ క్రమంలో ఆ దేశ రాజధాని కరాకస్ లో భారీ పేళ్లు చోటుచేసుకున్నాయి.నిమిషాల వ్యవధిలో ఏడు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి. విమానం తక్కువ ఎత్తులో ఎగురుతున్న మిగతా 2లో

అందుకే అసెంబ్లీ సమావేశాలను

## బహిష్కరించాం



❇అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిన బీఆర్ఎస్

❇ప్రజా సమస్యలపై సీఎం సమాధానాలు చెప్పడం లేదని వేముల మండిపాటు

❇వచ్చే సమావేశాల్లోనైనా తమకు మైక్ ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమ పార్టీ సభ్యులకు స్పీకర్ మైక్ ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ అసెంబ్లీ సమావేశాలను బాయ్ కాట్ చేసింది. అనంతరం, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మిగతా 2లో

## ఆరు నెలల్లో మౌలిక వసతులు పూర్తి

**అమరావతిలో 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయి**

ఏప్రిల్ నాటికి పూర్తి చేసి హ్యాండోవర్ చేస్తామన్న మంత్రి

వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని వెల్లడి

అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.



అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు.రాజధాని గ్రామాల్లో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మిగతా 2లో

అధికారాన్ని అడ్డుపెట్టుకుని

## దుర్మార్గంగా దాడులా?

**సావిత్రి బాయి పూలే జయంతి: వైఎస్ జగన్ నివాళులు**

విజయప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం దారుణం

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

అధికార పార్టీ అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారు

చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవ



అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం యల్లనూరు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయప్రతాప్ రెడ్డిపై టీడీపీ వర్గీయుల హత్యాయత్నం దారుణమని మిగతా 2లో

రోడ్డుకు అడ్డొచ్చిందని..

## మామ ఇంటినే కూల్చేశా



⏩కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు విస్తరణ విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు

⏩రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్ అనే విధంగా రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి ఇంటిని కూల్చివేసినట్లు గడ్కరీ స్వయంగా వెల్లడించారు.

ఢిల్లీ: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రోడ్డు విస్తరణ విషయమై కీలక వ్యాఖ్యలు చేశారు. రూల్ ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్ అనే విధంగా రోడ్డు విస్తరణ పనుల కోసం తన మామగారి మిగతా 2లో

రాష్ట్రంలో పీక్స్‌కు చేరిన ప్రాజెక్ట్ వార్.. అధికార, విపక్షల మధ్య

## ప్రజెంటేషన్ యుద్ధం

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

కృష్ణా నది జలాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు శాసనసభకు రాకపోవడం దురదృష్టకరం అన్నారు.

ఈ విషయంలో వాళ్లేదో గొప్పగా చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల అంశం ప్రస్తుతం తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది.

అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్' వార్ పీక్స్‌కు చేరింది.

ప్రధానంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్మాణం, ఒప్పందాల్లో జరిగిన లోపాలను, ఆర్థిక నష్టాలను ప్రజల ముందు ఉంచడమే లక్ష్యంగా ఈ పీపీటీ కొనసాగనుంది.

**తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలం**

**'బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం'**

**పాలమూరులో బీఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తి పోయలేదు**




కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన ఒక్క నీటి బొట్టు కూడా వదలమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..కృష్ణా నది జలాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ వాళ్లు శాసనసభకు రాకపోవడం దురదృష్టకరం అన్నారు. ఈ విషయంలో వాళ్లేదో గొప్పగా చేసినట్టు ప్రచారం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం కృష్ణా గోదావరి నది జలాల నుండి తెలంగాణకు రావాల్సిన నీటి విషయంలో ఒక్క టీఎంసీ కాదు కదా ఒక్క చుక్క నీటిని కూడా వదిలిపెట్టదని స్పష్టం చేశారు. చుక్క నీరు కూడా ఎవరికి పోదని మిగతా 2లో

బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతోనే..

## కృష్ణా జలాల్లో అన్యాయం

ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం: బండి సంజయ్

ప్రధాని మోదీకి సీపీఐ ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాల్సిందే: బండి సంజయ్

ప్రధానిపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్న బండి

కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణ కోల్పోవడానికి బాధ్యతలేని, అసభ్యకరమైన భాషే కారణమని వ్యాఖ్య

అసెంబ్లీలో అటువంటి వ్యాఖ్యలను స్పీకర్ అనుమతించడం బాధాకరమని వెల్లడి



హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీపై కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే కూనంనేని చేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా ఉన్నాయని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ఎక్స్ వేదికగా బండి సంజయ్ మండిపడ్డారు. 'దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణను కోల్పోయింది. ఇందుకు ఇలాంటి బాధ్యతలేని, అసభ్య భాషే ప్రధాన కారణం. తెలంగాణ అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలను అనుమతించడమే కాకుండా ఆ మాటలను ఆస్వాదిస్తూ స్పీకర్ నవ్వడం బాధాకరం. మిగతా 2లో

శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ఘటన

## దారుణాతి దారుణం



❖తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి సీరియస్ గా స్పందించారు.

❖ఘటనను దారుణాతి దారుణమైనదిగా అభివర్ణించారు.

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ఘటనపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మిగతా 2లో

కొండగట్టు అభివృద్ధికి కర

## సేవకుడిని అవుతా

**ఆంజనేయస్వామి అందరి దేవుడు**

**మేడిపల్లి సత్యం 2008 నుంచి తెలుసు: పవన్ కల్యాణ్**

**కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది..**

తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

కొండగట్టు అంజనేయను దర్శించిన ఆయన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి తనకు తెలుసని చెప్పారు.

ఉస్మానియాలో ఎన్ఎస్‌యూ నాయకుడిగా ఉన్నపుడు, తనతోపాటు కలిసి పనిచేసే వారని తెలిపారు.

తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి అని చెప్పారు.

నకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం అని తెలిపారు.

తాను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.

ఆంజనేయస్వామి అందరి దేవుడు అని, విశ్వాంతర్యామి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు.



వసతి సముదాయం, దీక్షా మండపానికి శంకుస్థాపనకాగా కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో మిగతా 2లో

సంప్రదాయ పరిశ్రమల బలోపేతానికి

## నిబద్ధతతో పని చేస్తోంది



⏩రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

⏩శ్రీకాకుళం జిల్లాలోని అంపోలు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు.

⏩ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అగస్త్యేశ్వర చేనేత సహకార సంఘాన్ని కేంద్రమంత్రి సందర్శించారు.

రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమలను మిగతా 2లో

## 'ఇక సమయం వచ్చింది'.. భారత్ మద్దతు కోరిన బలూచ్ ప్రతినిధి

మంత్రి ఎస్. జైశంకర్‌కు ఒక బహిరంగ లేఖ రాశారు. చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ తుది దశకు చేరుకోవడంతో, రాబోయే కొద్ది నెలల్లో బలూచిస్థాన్‌లో చైనా తన సైన్యాన్ని మోహరించే ప్రమాదం ఉందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చైనా-పాకిస్థాన్ కూటమి భారత్, బలూచిస్థాన్ రెండింటికీ పెను ప్రమాదమని పేర్కొంటూ, ఈ సమస్యను సమూలంగా పెకిలించి వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పిలుపునిచ్చారు.నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' ద్వారా మీర్ యార్ ఈ లేఖను విడుదల చేశారు. "బలూచిస్థాన్ గడ్డపై చైనా సైనికులు అడుగుపెడితే, అది భారత్, బలూచిస్థాన్ భవిష్యత్తుకు ఊహించని ముప్పును కలిగిస్తుంది" అని ఆయన హెచ్చరించారు. గత 79 ఏళ్లుగా పాకిస్థాన్ ఆక్రమణ, ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదం, దారుణమైన మానవ హక్కుల ఉల్లంఘనలతో బలూచ్ ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ దేశానికి శాశ్వత శాంతి, సార్వభౌమత్వం లభించేందుకు ఈ సమస్యను మూలాలతో పెకిలించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.గతేడాది (2025) పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మోదీ ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' ద్వారా తీసుకున్న సాహసోపేతమైన చర్యలను ఆయన ప్రశంసించారు. ఇది ప్రాంతీయ భద్రత పట్ల భారత నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. బలూచిస్థాన్‌లోని హింగ్లాజ్ మాత ఆలయం వంటి చారిత్రక ప్రదేశాలను ప్రస్తావిస్తూ, భారత్-బలూచిస్థాన్ మధ్య ఉన్న పురాతన బంధాన్ని గుర్తుచేశారు. ఆరు కోట్ల బలూచ్ ప్రజల తరపున శాంతి, వాణిజ్యం, రక్షణ, భద్రత వంటి రంగాల్లో భారత్‌తో భాగస్వామ్యం కోరుకుంటున్నట్లు తెలిపారు.అయితే, మీర్ యార్ బలూచ్ రాసిన ఈ లేఖపై ఇప్పటివరకు భారత్, పాకిస్థాన్, లేదా చైనా ప్రభుత్వాల నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళ్తున్నందున, సీపీఈసీ ప్రాజెక్టును భారత్ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.

## వెనెజువెలాలో భారీ పేలుళ్లు

శబ్దాలు వినిపించాయని స్థానికులు పేర్కొన్నట్లు ఆదేశ మీడియా తెలిపింది. డ్రగ్స్ ను తరలిస్తున్న బోట్స్, జలాంతర్గాములపై అమెరికా దాడులను ముమ్మరం చేసింది. ఈ పరిణామాల నడుమ తాజాగా వెనెజువెలాలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. శనివారం తెల్లవారుజామున పేలుడు శబ్దాలు వినిపించడంతో.. ప్రజలు వీధుల్లోకి పరుగులు తీశారు.చమురు నిల్వలు, ఖనిజాల కోసం ట్రంప్ ప్లాన్అమెరికా సైన్యం విడుదల చేసిన వివరాల ప్రకారం.. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జరిపిన 30 కంటే ఎక్కువ దాడుల్లో 107 మంది మరణించినట్లు తెలిపింది. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో మాత్రం మాదకద్రవ్యాల కార్యకలాపాలతో తమకు ఎలాంటి సంబంధాలు లేవని వాపోయారు. తమదేశంలో ఉన్న అతిపెద్ద చమురు నిల్వలు, అరుదైన భూమి ఖనిజ సంపద కోసం ట్రంప్ తనను అధికారం నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా.. ఇప్పటి వరకూ వెనెజువెలా ప్రభుత్వం, అమెరికా ఈ పేలుళ్లపై స్పందించకపోవడం గమనార్హం.

## అందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాం

వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి ప్రజా సమస్యలపై సమాధానాలు చెప్పకపోవడం అసెంబ్లీ ధర్మానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. "ప్రజా సమస్యలపై సమాధానం ఇవ్వకుండా ఇష్టానుసారం మాట్లాడుతూ, హరీశ్ రావును టార్గెట్ చేయడం అసహ్యకరం" అని తెలిపారు.ప్రశాంత్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యవహారాన్ని కూడా ప్రశ్నించారు. అసెంబ్లీలో అధికారపక్షానికి మాత్రమే మైక్ ఇవ్వడం దారుణమని అన్నారు. అందుకే తాము అసెంబ్లీని బహిష్కరించామని తెలిపారు. "అసెంబ్లీని బహిష్కరించాల్సి రావడం బాధాకరం, ఇప్పటికైనా వారికి కనువిప్పు కలిగి, వచ్చే సమావేశాల్లోనైనా మాకు మైక్ ఇవ్వాలనేది మా డిమాండ్" అని చెప్పారు.అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు.

## రోడ్డుకు అడ్డొచ్చిందని.. మామ ఇంటినే కూల్చేశా

ఇంటిని కూల్చివేసినట్లు గడ్కరీ స్వయంగా వెల్లడించారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో, నెటిజన్లు స్పందిస్తూ.. నితిన్ గడ్కరీ తనదైన శైలిలో నిర?యాలు తీసుకోవడంలో దిట్ట అంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఇంతకీ ఏం జరిగిందంటే.. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, ఆయన సతీమణి కాంచన్ తాజాగా ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ తన వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన, షాకింగ్ విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫరా ఖాన్ వంటమనిషి దిలీప్.. నితిన్ గడ్కరీకి ఒక విజ్ఞప్తి చేశారు. తన ఊరిలో రోడ్డు వేయమని గడ్కరీని కోరగా.. ఫరా తమాషాగా దిలీప్ ఇంటి మీద నుంచే రోడ్డు వేయండి సార్ అని ఫన్నీ కామెంట్స్ చేశారు.

## శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ఘటన దారుణాతి దారుణం

సీరియస్ గా స్పందించారు.ఘటనను దారుణాతి దారుణమైనదిగా అభివర్ణించారు. విషయంపై శనివారం స్పందిస్తూ ఒక మద్యం సేవించిన వ్యక్తి ఏకంగా టీటీడీ అనుబంధ దేవాలయంలోని రాజగోపురంపైకి ఎక్కడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అందులోనూ సదరు వ్యక్తి తనకు మద్యం కావాలని డిమాండ్ చేయడాన్ని తప్పుబట్టారు. అక్కడ వరకు మద్యం తాగిన వ్యక్తి చేరుకున్నాడంటే భద్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో టీటీడీ ప్రతిష' పూర్తిగా మంటగలిసే పరిస్థితి నెలకొందని విమర్శించారు.తిరుమల కొండపై మద్యం, మాసం దొరుకుతున్నాయని ఆరోపణలు గుప్పించారు. తరచూ భద్రతా వైఫల్యాలు వెలికి వస్తున్నా.. వాటిని సవరించుకునే ప్రయత్నం జరగడం లేదని అన్నారు. ఇప్పటి వరకు భక్తుల భద్రతకే అనుకుంటే ఇప్పుడు టీటీడీ ఆధ్వర్యంలో దేవాలయాల భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. చైర్మన్ బీఆర్ నాయుడు వీఐపీ సేవల్లో తరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన దర్శనాల చిట్టా బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సీఎంఓ నుంచి వచ్చే సిఫార్సు లేఖలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు.

## సంప్రదాయ పరిశ్రమల బలోపేతానికి నిబద్ధతతో పని చేస్తోంది

బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.శ్రీకాకుళం జిల్లాలోని అంపోలు గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి అగస్త్రేశ్వర చేనేత సహకార సంఘాన్ని కేంద్రమంత్రి సందర్శించారు. పర్యటనలో భాగంగా చేనేత కార్మికులతో కొంత సమయాన్ని గడిపారు. వారి కష్టసుఖాలు, మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను చేనేత కార్మికులు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వాటికి సరైన పరిష్కారం చూపించాలని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ తరతరాలుగా సంప్రదాయ ఖాదీ నెయ్యడం కొనసాగిస్తున్న చేనేతకారుల నిబద్ధత ప్రశంసనీయం అన్నారు. వారితో కాసేపు గడిపితే వారిలోని నైపుణ్యం గొప్పతనం తెలిసిందన్నారు. చేనేతకారులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అదే విధంగా వారి వ్యాపారం, వృత్తి అభివృద్ధికి అన్ని విధాల సహాయాన్ని అందిస్తానని హామీనిచ్చారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంప్రదాయ పరిశ్రమలను బలోపేతం చేస్తోందన్నారు. గ్రామీణ స్థాయిలో కళాకారులు, కార్మికులకు సాధికారత కల్పించడానికి నిబద్ధతతో పని చేస్తోందని స్పష్టం చేశారు.

## వచ్చే కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని వచ్చే మార్చి-ఏప్రిల్?లో రాష్ట్రంలో మరోవిడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.గతంలో మాదిరిగా ఎన్నికలప్పుడే హామీలు అమలు కాకుండా మరో ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్నామని చెప్పారు. ఇవాళ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ మాట్లాడిన మంత్రి పొంగులేటి.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పింక్ కలర్ షర్ట్ ఉంటేనే ఇండ్లు ఇచ్చేవారని కానీ మేము రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు నిధులు ఇస్తున్నామని కేసీఆర్ దత్తత తీసుకున్న వాసాల మర్రిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మేం కట్టించామన్నారు.

## సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేస్తాం

గుంటూరులోని శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనులను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే బ్రిడ్జికి సంబంధించిన పిల్లర్ల నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని సాంకేతిక అనుమతులు కూడా సాధించినట్లు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి తుది అనుమతి లభించిన వెంటనే, రాబోయే 10 నుంచి 15 రోజుల్లోనే భారీ క్రేన్లను రంగంలోకి దించుతామన్నారు. బ్రిడ్జి సెంటర్ పార్ట్ తొలగింపు పనులను యుద్ధప్రతిపాదికన ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు.ప్రాజెక్టులో ఎదురవుతున్న భూసేకరణ , స్థానిక షాపుల యజమానుల సమస్యలపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిగాయన్నారు. వీటిని త్వరలోనే సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో పీక్స్‌కు చేరిన ప్రాజెక్ట్ వార్.. అధికార, విపక్షల మధ్య ప్రజెంటేషన్ యుద్ధం

తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నామని అన్నారు.కృష్ణా నది జలాల్లో నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో కొందరు రైతులు ఆధారపడి ఉన్నారని చెప్పారు. నీటి హక్కులు కాపాడటంలో గత ప్రభుత్వం కంటే తాము సమర్థవంతంగా పని చేశామన్నారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు తీరని అన్యాయం చేసింది గత ప్రభుత్వమేనని ఆరోపించారు.కృష్ణా బేసిన్‌పై ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి.. పాలమూరులో బీఆర్ఎస్ తట్టెడు మట్టి ఎత్తి పోయలేదని మండిపడ్డారు. వచ్చే మూడేళ్లల్లో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్న ఉత్తమ్.. పాలమూరు ప్రాజెక్ట్ తరవాత కాళేశ్వరం మొదలైనా ఇప్పటికీ పాలమూరు పూర్తి కాలేదన్నారు."కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం 90 వేల కోట్లు ఖర్చు చేశారు.. పాలమూరు కు కేవలం 27వేల కోట్లు మాత్రమే. కాళేశ్వరానికి అన్ని అనుమతులు వచ్చాయి. పాలమూరకు ఇప్పటికీ అనుమతులు పూర్తిగా రాలేదు. పాలమూరు ప్రాజెక్టును కావాలనే బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది బీఆర్ఎస్ సభ్యులు సభకు ఎందుకు రావడం లేదు. కేసీఆర్.. కృష్ణా , గోదావరి జలాలపై ఎన్నో అనుమానాలు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని మేం ఖండిస్తున్నాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.'కృష్ణా నీటిలో చుక్క నీరు వదులుకోం. తెలంగాణ హక్కులను కాపాడటంతో రాజీపడం. తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంతకాలు చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసింది. తెలంగాణకు 34 శాతం నీళ్లు చాలు అని కేసీఆర్, హరీష్‌రావు సంతకాలు చేశారు. కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా అబద్ధాలు చెప్పారు. కూర్చువేసుకొని దేవరకద్ర ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారు.. కానీ ఇప్పటికీ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 24 వేల కోట్ల బడ్జెట్ల ఇరిగేషన్‌కు కేటాయిస్తే అందులో 16 వేల కోట్లు ఇంట్రెస్ట్‌కే వెళ్లాయి. కాళేశ్వరం ప్రాజెక్టు ను 2నుంచి 3టీఎంసీ లకు పెంచారు... పాలమూరు ప్రాజెక్టును 1.5 నుంచి 1టీఎంసీకి పంపారు" అని ఉత్తమ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ అసెంబ్లీలో కృషా? నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృషా? నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృషా? నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృషా? జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృషా? నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృషా? నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు.పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృషా? బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ కూడా అదనంగా పెంచారని.. అదే సమయంలో పాలమూరు%--%రంగారెడ్డి ప్రాజెక్టులో టీఎంసీలను తగ్గించారని మండిపడ్డారు.ఏపీ, తెలంగాణ మధ్య కృషా? నదీ జలాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు త్వరలో వెలువడనుందని మంత్రి తెలిపారు. తాను స్వయంగా ట్రిబ్యునల్ వాదనలకు హాజరవుతున్నానని, కృషా? నదీ జలాల్లో తెలంగాణకు 72 శాతం వరకు నీటి కేటాయింపులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తెలంగాణకు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మొత్తం 814 టీఎంసీల కృషా? నీళ్లను తెలంగాణ, ఏపీకి న్యాయంగా కేటాయించాలన్నారు. తెలంగాణకు కృషా? నదిలో 72 శాతం వాటా కావాలని వాదనలు వినిపిస్తున్నామని చెప్పారు.

## కొండగట్టు అభివృద్ధికి కర సేవకుడిని అవుతా

వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు.తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.కొండగట్టు అంజనేయను దర్శించిన ఆయన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 2008 నుంచి తనకు తెలుసని చెప్పారు. ఉస్మానియాలో ఎన్ఎస్‌యూ నాయకుడిగా ఉన్నప్పుడు, తనతోపాటు కలిసి పనిచేసే వారని తెలిపారు. తెలంగాణ ప్రజలు, సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి అని చెప్పారు. తనకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్నస్వామి దివ్య అనుగ్రహానికి ప్రత్యక్ష సాక్షి సత్యం అని తెలిపారు.తాను గతంలో కొండగట్టు సందర్శించినపుడు అర్చకులు అప్పట్లో సత్రం కావాలని కోరుకున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ అభివృద్ధి పనులు స్వామి ఆదేశంగా భావిస్తున్నానని. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి టీటీడీ బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆంజనేయస్వామి అందరి దేవుడు అని, విశ్వాంతర్యామి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అంజనేయ స్వామి ఓ ప్రాంతానికి మాత్రమే దేవుడు కాదన్నారు. తమ ఇలవేల్పు ఆంజనేయ స్వామికి సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ మార్గాన్ని కూడా సాకారం అందిస్తామన్నారు. అందరూ పూనుకుంటే ఆంజనేయస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. రామభక్తులు అనుకుంటే కానిదంటూ ఏదీ ఉండదన్నారు. త్వరలోనే కొండగట్టు ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు ఆంజనేయస్వామి ఆదేశంగా భావిస్తున్నానని చెప్పారు. బలమైన సంకల్పంతో చేపట్టిన పనికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తగిన సహకారం అందించినందుకు ఆనందంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు.వసతి సముదాయం, దీక్షా మండపానికి శంకుస్థాపనకాగా కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ.35.19 కోట్లతో వసతి సముదాయం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపనలు చేశారు. 2024 ఎన్నికల ముందు వారాహి యాత్ర ప్రారంభ సమయంలో కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి పవన్ కళ్యాణ్ వెళ్లారు. అప్పుడు ఆలయంలో వసతి సముదాయం, దీక్షా మండపం అవసరాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి ఆలయ అధికారులు, పండితులు తీసుకెళ్లారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తులు, ఆంజనేయస్వామి మాల ధరించి వస్తున్న స్వాములు పడుతున్న ఇబ్బందులను పవన్‌కి తెలిపారు. దీంతో ఈ విషయాన్ని టీటీడీ దృష్టికి పవన్ కళ్యాణ్ తీసుకెళ్లారు. ఈ మేరకు టీటీడీ ధార్మిక మండపాల నిర్మాణాల నిమిత్తం వెచ్చిస్తున్న నిధుల నుంచి రూ.35.19 కోట్లను కొండగట్టు ఆలయంలో సత్రం, దీక్షల విరమణ మండపాలను నిర్మించేలా కేటాయించింది. ఈ నిధులతో మొత్తం 96 గదుల వసతి సముదాయం, 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా అతి పెద్ద మండపం అందుబాటులోకి రానున్నాయి. ఈ పనులకు పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు వేదపండితులు శాస్త్రోక్తంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామి వారి దర్శనం చేయించారు. కొండగట్టు ఆంజనేయస్వామి తన ఇంటి ఇలవేల్పు అని ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.కొండగట్టు ఆంజనేయ స్వామిని టిటిడి బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. అనంతరం నేరుగా వెళ్లి స్వామివారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ టిటిడి సహకారంతో రూ 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 96 వసతి గదులు, ఒకేసారి రెండు వేల మంది దీక్షాపరులు మాల విరమణ చేసేలా విరమణ మండపాలకు శంకుస్థాపన చేశారు.

## ఆరు నెలల్లో మౌలిక వసతులు పూర్తి

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయన తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి శ్రవణ్ కుమార్‌తో కలిసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదటి రోజు నేలపాడు, మల్కాపురం గ్రామాల్లోని నివాసితులు, రైతులు, అధికారులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా చేపట్టిన ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్లాట్ల అభివృద్ధి, ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాల పురోగతిని ఆయన వివరించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.రాబోయే ఆరు నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు. గతంలో నిలిచిపోయిన లేఅవుట్ ఫార్మేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో అన్ని సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని తెలిపారు. ప్రధానంగా రహదారుల అనుసంధానం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వారి భాగస్వామ్యంతోనే నవ్యాంధ్ర రాజధానిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.అనంతరం రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ భవన నిర్మాణాలను పరిశీలించారు. 4,026 గృహ సముదాయాల నిర్మాణం జరుగుతోందన్నారు. 500 గ్రౌండ్ ఫ్లోర్ నివాసాలు మినహా మిగతావన్నీ మార్చి 31 నాటికి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మంత్రులు, జడ్జిల నివాసాల్లో బ్రిక్స్ వర్క్ పూర్తయ్యిందన్నారు. జనవరి 7 నుంచి రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రారంభించనున్నాం అన్నారు. ల్యాండ్ పూలింగ్ కు మెజారిటీ ప్రజలు అంగీకరించారని తెలిపారు. కొందరు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఏపీ రాజధాని అమరావతిలో రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీల కోసం నిర్మిస్తున్న నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండోవర్ చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో 186 బంగ్లాలు, మిగతా 3,840 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు.ఈ ఏడాది అమరావతిలో ఎక్కువ వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. అయితే, ప్రస్తుతం అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల బంగ్లాలు ఎక్కువ భాగం ఇప్పటికే పూర్తయినట్లు, జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుది దశకు చేరిందని, అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశలో ఉన్నాయని తెలిపారు.500 నివాస సముదాయాలను మినహా మిగతా భవనాలను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని నారాయణ చెప్పారు. అన్ని భవనాలు పూర్తయిన తర్వాత, జీఏడీ కి హ్యాండ్ ఓవర్ చేస్తామని, వారు కేటాయింపు ప్రక్రియను చేపడతారని వెల్లడించారు. అలాగే, అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ జనవరి 7న జారీ చేస్తామని, ఇంకా 4.5 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, రాష్ట్ర మంత్రులు, అధికారులు, జడ్జీలు కోసం ఆధునిక, సౌకర్యవంతమైన నివాస వసతులు అమరావతిలో అందుబాటులోకి వస్తాయి.సావిత్రిబాయి పూలే పోరాట ఫలితంగానే నేడు కోట్లాది మంది ఆడబిడ్డలు చదువుకుంటున్నారని కొనియాడారు. అక్షరాస్యత తక్కువగా ఉన్న గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆమె ప్రకటించారు. అసమానతలు లేని సమాజం కోసం పరితపించి, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన అకుంఠిత దీక్షను సూర్తిగా తీసుకొని అక్షరాస్యత పెంపునకు కృషి చేస్తామని కల్వకుంట్ల కవిత సంకల్పించారు. సావిత్రిబాయి పూలే గారి సూర్తితో మహిళా విద్యాభివృద్ధి కోసం పాటుపడదాం అని ఆమె ట్విట్టర్ వేదికగా తెలిపారు. తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత.సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు .

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని దుర్మార్గంగా దాడులా?

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. ఈ తరహా దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం ఎంత మాత్రం సరికాదని హెచ్చరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను, అనైతిక కార్యక్రమాలను, అరాచకాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వారికి గట్టిగా బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందన్నారు.టీడీపీ వర్గీయుల చేతిలో గాయపడిన విజయ ప్రతాప్‌రెడ్డి ఆరోగ్యంపై ఆయన తండ్రి భోగతి నారాయణరెడ్డితో వైఎస్ జగన్ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. దాడి జరిగిన తీరును నారాయణరెడ్డి జగన్‌కు వివరించారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని టీడీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడడం దారుణమని ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నాయకుల వైఫల్యాలను ప్రశ్నిస్తే ఇలా భయోత్పాతం సృష్టిస్తుండటాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు.వైఎస్సార్‌సీపీ నాయకులంతా ధైర్యంగా ఉండాలని, పార్టీ అందరికీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. రాజకీయాలు ఇంతలా దిగజారిపోవడం దురదృష్టకరమన్నారు. చేయకూడని తప్పులు చేస్తున్న వారిపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారం తగిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రతాప్‌రెడ్డి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి. ఆ మహనీయురాలి జయంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. మహిళల అభ్యుదయానికి విద్యే నాంది అని దృఢంగా నమ్మి, సమాజపు కట్టుబాట్లను ధైర్యంగా ఎదుర్కొంటూ 1848లోనే పూణేలో దేశంలో తొలి బాలికల పాఠశాలను స్థాపించిన భారతదేశపు తొలి మహిళా గురువు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు.ఇదిలా ఉంచితే, వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు పార్టీ నేతలు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష?, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ మూర్తి, పలువురు బీసీ నేతలు హాజరయ్యారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరుతోనే..కృష్ణా జలాల్లో అన్యాయం

ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. మిత్రపక్షాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం రాజకీయ దూషణలకే పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయి. తక్షణమే ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి. దేశ ప్రజలకూ, గౌరవ ప్రధానికీ నిస్సందేహంగా క్షమాపణ చెప్పాల్సిందే' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్షమాపణ చెప్పాల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీపై కూనంనేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.అసెంబ్లీ వేదికపై ఇలాంటి వ్యాఖ్యలకు ఏమాత్రం స్థానం లేదని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణ కోల్పోవడానికి ఇలాంటి బాధ్యతలేని, అసభ్యకరమైన భాషే కారణమని విమర్శించారు.తెలంగాణ అసెంబ్లీలో అటువంటి వ్యాఖ్యలను స్పీకర్ అనుమతించడం బాధాకరమని బండి సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, మిత్రపక్షాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం రాజకీయ దూషణలకే పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కూనంనేని తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని, దేశ ప్రజలకు అలాగే ప్రధాని నరేంద్ర మోదీకి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలతోనే కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికే కేంద్రంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు తమ తప్పును ఒప్పుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "నీటి వాటాల్లో తెలంగాణకు మొదట అన్యాయం చేసిందే కాంగ్రెస్. రాష్ట్ర విభజన చట్టంలో కృష్ణా జలాల వాటా పంపిణీలో సెక్షన్ 89ను చేర్చి అన్యాయం చేసింది. తర్వాత కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో 299టీఎంసీలు చాలని సంతకం చేసి తెలంగాణ హక్కులను కాలరాసింది" అని విమర్శించారు. 'పాలమూరు-రంగారెడ్డి'కి సంబంధించి కేంద్రం అడిగిన వివరాలివ్వకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని.. అందుకే డీపీఆర్‌ను కేంద్రం వెనక్కి పంపిందని తెలిపారు. ఇప్పటికైనా ఆ తప్పిదాలను సరిదిద్దాలని సూచించారు. కాగా, మూడు రోజుల పర్యటన నిమిత్తం అండమాన్ నికోబార్ దీవులకు వెళ్లిన బండి సంజయ్.. శుక్రవారం అక్కడి 'కాలాపానీ' జైలును సందర్శించారు.

# యూ టి ఆఫ్ నూతన క్యాలెండర్ డైరీను ఆవిష్కరణ

## అఖండ భూమి న్యూస్ తరపున నంద్యాల ఎంపీ "డాక్టర్. బైరెడ్డి. శబరిగారికి" జన్మదిన శుభాకాంక్షలు




**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మంచితనానికి మారుపేరు...ఇతరులకు సహాయం చేయడంలో మీరు చూపే సహకారం. "మార్పు కోసం గళమెత్తిన అగ్నిశిఖరం. నిరుపేదల పక్షాన నిలిచే ధైర్యశాలి. ప్రశ్నించడమే మీ తత్వం.....పోరాడటమే మీ నైజం. భవిష్యత్తులో మరింత పవర్‌ఫుల్‌గా ఎదగాలని, ప్రజా సేవలో నిరంతరం దూసుకుపోవాలని, ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గారికి అఖండ భూమి న్యూస్ తరపున జన్మదిన శుభాకాంక్షలు....??

## సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు...!




**అనంతగిరి జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** అరకువేలి మండలము సి కోలనీ వీధిలో శనివారం నాడు మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి తాంగుల కళ్యాణి ఆధ్వర్యంలో భారతదేశ మహిళా మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమము స్వర్గీయ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాచిపెంట. చిన్నస్వామి, మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కు మహాత్మ జ్యోతిరావు పూలే గారితో బాల్య వివాహము జరిగింది, భారతదేశ మొట్టమొదటి మహిళ జాతీయ ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల స్త్రీ విద్యకు ముందుండి పోరాడిన మహిళ వీరనారి. పేద కార్మికులు నిర్మూలనకు కృషి ఆనాడు చదువుకు దూరం అవుతున్న విద్యార్థినుల పట్ల మహిళల పట్ల1848 పూణే లో ఒక పాఠశాలను నెలకొల్పి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారిణి గొప్ప మహనీయురాలు అని సావిత్రిబాయి పూలే ఆదర్శంగా మహిళలు యువత ముందుకు వచ్చి సామాజిక సేవలు చైతన్యవంతులుగా చైతన్య పరచాలని ఈ సందర్భంగా చిన్న స్వామి యువతకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శెట్టి భగత్ రామ్ కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాంగి గంగాధర్ ఓబీసీ జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ అరకు వేలి మండల అధ్యక్షుడు చిట్టం నాయక్ బల్ల బద్దర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబం



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు జనవరి 6వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) కుటుంబం శనివారం విఐపి విరామ సమయంలో వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం కప్పి రంగనాయక మండపం లో అందించగా తీర్థప్రసాదాలు స్వీకరించారు. శనివారం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అర్చకులు స్వామివారికి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు ఏకాంతంగా నిర్వహించారు. శనివారం వేకువ జాము నుండి వైకుంఠ ద్వారాలు తెరిచారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైకుంఠ ద్వారాల గుండా వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం అని ఆయన అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నానని అన్నారు.

## రహదారి తోనే అభివృద్ధి.





**జి.మాడుగుల, జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మన్యంలోని మారుమూల గ్రామాల రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. గెమ్మెలి పంచాయతీ కులుపాడు నుంచి చీమలపాడు గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రహదారిని ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వేరు వేరుగా శనివారం ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.60 కోట్లను మంజూరు చేసింది. శాస్త్రోక్తంగా టెంకాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మౌలిక వసతులు కీలకమని పేర్కొన్నారు. రహదారి నిర్మాణం పూర్తయ్యాక గ్రామస్థులకు రాకపోకల సౌలభ్యం పెరుగుతుందని, విద్య, వైద్యం తదితర సేవలకు సులభంగా చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. స్థానిక సర్పంచ్ కొండబాబు, ఎంపీపీ అప్పలరాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, కూటమి నాయకులు చిట్టిబాబు, కళ్యాణం, కొండలరావు, భీమన్న, గణపతి, పి. భీంబాబు, చిరంజీవి, వైసీపీ నాయకులు పందన్న, బంగార్రాజు, సీతారామనాయుడు, పంచాయతీ రాజ్ జేఈ, వెలుగు ఏపీఎం కొండబాబు, ఎస్సై సాయిరాం పడాల్ వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి బట్టీ పై ప్రత్తిపాడు పోలీసులు దాడుల

**60, లీటర్ల నాటు సారాయి,3000 లీటర్ల బెల్లపువూట ధ్వంసంచేసిన సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐ లక్ష్మీకాంతం**



**ప్రతిపాడు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం చింతలూరు గ్రామశివారున నాటుసారా స్థావరం పై ప్రత్తిపాడు పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. పోలీసులుకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం, అధ్వర్యంలో తమ సిబ్బంది దాడులు నిర్వహించారు. సంఘటన స్థలములో సారా కాస్తున్న ముగ్గురు వ్యక్తులు అదుపులోకి తీసుకొన్నారు.. వారి వద్ద నుండి 60 లీటర్ల నాటు సారాయిని,నాటుసారాయి కాసేందుకు ఉపయోగించే 3000 లీటర్లు అమ్మోనియా కలిపిన బెల్లపు ఊటను, నాటుసారాని తయారు చేయడానికి ఉపయోగించిన సామాగ్రిని పోలీసులు ధ్వంసం చేశారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తామని అన్నారు. ప్రత్తిపాడు మండలంలో ఎక్కడైనా నాటుసారా కాసిన మరియు రవాణా చేసిన అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడుతున్న వారి సమాచారం తెలిపేందుకు ఈ క్రింది నెంబర్లు ప్రత్తిపాడు ఎస్ఐ 9440796570, సిఐ 9440796530, తెలియపరచాలని సందర్భంగా కోరారు

## కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రివర్యులు

**కింజారపు.అచ్చెన్నాయుడుగారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్... గంజాయి. నాగముని..**



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు పట్టణమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కింజారపు. అచ్చంనాయుడు కర్నూలు పట్టణమునకు విచ్చేసిన సందర్భంగా కర్నూలు అతిథి గృహములో మంత్రిని ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని మర్యాదపూర్వకంగా పూల బొకేలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు,జిల్లా ఉన్నతాధికారులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్య అతిధిగా జడ్పీటీసీ సిపిఎం పార్టీ దిసారి గంగరాజు...?**






**అనంతగిరి జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం లో గల బాలికల-3 ఆశ్రమ పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ యూ టి ఆఫ్ క్యాలెండర్, డైరీ, స్టిక్కరింగ్,2026 నూతన సంవత్సరం సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన అనంతగిరి మండల జడ్పీటీసీ దిసారి గంగరాజు, ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్, డైరీ, స్టిక్కరింగ్ ఆవిష్కరణ జరిపించారు, ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మొదటిగా ఉపాధ్యాయయు లందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ యూ టి ఆఫ్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించడం నాకు చాలా సంతోషంగా ఉంది, అన్నారు, అలాగే ఉపాధ్యాయయులందరు కూడా మండలం లో విద్యార్థులను బోధన విషయం పై విద్యార్థిని విద్యార్థులకు మంచి నడవడి విద్య బోధన నిర్పించి మండలనికి జిల్లాలో విద్య విషయంలో అనంతగిరి మండలానికి పాఠ్యము నేర్పించే విషయంలో మొట్ట మొదటిగా నిలవాలని నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్బంగా ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమం లో మండల ఏం.ఇ. ఓ. కె బాలాజీ, బి. నాగేశ్వరావు, మాట్లాడుతు గిరిజన విద్యార్థుల విద్యార్థినిలకు తమ వంతు జిల్లాలో బోధన విషయాలపై మొదటిగా రావడానికి కృషి చేస్తాము వారు తెలిపారు,గిరిజన ఆశ్రమ పాఠశాల బాలికల-2 ప్రధానోపాధ్యాయురాలు, బి. మంగమ్మ ఉపాధ్యాయుల సమస్య లపై జరిగే పోరాటం లో అందరు కూడా యు టి ఆఫ్ ను సహకరించాలని అలాగే నూతన సంవత్సరం సందర్బంగా ఆమె ఉపాధ్యాయయులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు, టి ఆఫ్ జిల్లా కార్యదర్శి పుడిగి దేముడు,మాట్లాడుతూ ప్రతి ఏడాది క్యాలెండర్, డైరీ, స్టిక్కరింగ్, ఆవిష్కరణ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ సంఘం తరుపున నిర్వాహస్తామని అయన తెలిపారు,ఈ కార్యక్రమంలో అనంతగిరి ప్రధాన కార్యదర్శి జె. దేముడు, కార్యదర్శి పత్రిక నారజీ. మల్లేశ్వరరావు, అడిట్ కమిటీ కన్వీనర్ బి. విజయ్ కుమార్, సీనియర్ యు టి ఆఫ్ నాయకులు బోనంగి. సత్యనారాయణ పాడల్, మండ్యాకేడి. సుబ్బారావు, తెలుగు టీచర్, వంతల భాస్కరరావు, టీచర్, కమిడి ప్రసాద్ టీచర్, కేతా.రామారావు, జ్యోతి, పి. అప్పలస్వామి, పాడల్, ఈ కార్యక్రమం లో ఆశ్రమ పాఠశాల బాలికల-2 సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన నేత దొరబాబు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబ్బాడి పోటీలు

**విజేతలకు భారీ మొత్తంలో నగదు అందజేత**

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ క్రీడాకారుడుకు నగదు**



**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనసేన పార్టీ నర్సీపట్నం సీనియర్ నాయకులు అప్పన ఎన్ఎస్ జి దొరబాబు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కబ్బాడి పోటీలు నిర్వహిస్తున్నట్లు దొరబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన పార్టీ కార్యాలయంలో కబ్బాడి పోటీ లు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ కబడ్డీ పోటీల్లో విజేతలకు లక్ష రూపాయలు నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భారీ స్థాయిలో నిర్వహించే మెగా టోర్నమెంట్ను జిల్లాలో ఉన్న కబాడీ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకొని దిగ్విజయంగా చేయాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకున్న ప్రతిభను జిల్లా వ్యాప్తంగా చాటి చెప్పేందుకు నర్సీపట్నం ప్రజానీకాన్ని ఆటలతో ఆనందపరుస్తారని క్రీడల పట్ల ఉన్న అభిమానాన్ని ప్రేరేపిస్తారని యువతను కోరారు. క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి 36 వేల రూపాయలు, రెండవ బహుమతి 27,000, మూడవ బహుమతి 18000 నాలుగో బహుమతి 12,000 మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన క్రీడాకారులకు 6000 బహుమతులు నగదు రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. ఈనెల 9 నుండి 11 వరకు జరిగే కబడ్డీ పోటీల్లో పాల్గొనే కబాడీ జట్లు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించి వారి పేర్లను ఈనెల 8వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ కిరణ్ గొంప కృష్ణ, సతీషు చొప్ప నానాజీ త్రినాథ్ మారిశెట్టి రాజా పాల్గొన్నారు

## డోన్ మండలంలోని గుండాల గ్రామం రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్ ప్రతినిధి, గణేష్, జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ ఫోటోతో ముద్రించబడిన పాత పాసుపుస్తకాల్లో అనేక సాంకేతిక లోపాలు ఉండటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటన్నింటినీ సరిదిద్దుతూ ఇప్పుడు పూర్తిగా పారదర్శకమైన విధానంలో నూతన పాసుపుస్తకాలను రూపొందించామని,ఈ నూతన పట్టాదారు పాసుపుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్ (%ు= జశీఎవ%) మాత్రమే ఉంచడం ద్వారా ఎలాంటి రాజకీయ చిహ్నాలు లేకుండా రూపొందించామని, వెబ్ ల్యాండ్ డేటాతో అనుసంధానం చేయడం వల్ల భూమి వివరాలపై సంపూర్ణ నమ్మకాన్ని రైతులకు కల్పించనున్నాయని పేర్కొన్నారు.రీ-సర్వే పూర్తయిన రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లోని సుమారు 21.80 లక్షల మంది రైతులకు ఈ పాసుపుస్తకాలను స్థానిక గ్రామ సభల ద్వారా రెవెన్యూ సిబ్బంది అందజేయనున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం పర్యవేక్షణతో, నిబంధనలకు అనుగుణంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.రైతుల భూమి హక్కులను కాపాడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**యర్రగొండపాలెం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ ఆధ్వర్యంలో భారతదేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతి వేడుకలు ముస్లిం యూత్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది.

**ఇస్మాయిల్ మాట్లాడుతూలి**

అణగారిన వర్గాల జీవితాలలో అక్షర దీపం వెలిగించడానికి అనుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులులి లిసావిత్రిబాయి పూలే ఫాతిమా షేక్ ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వెంకటేశ్వర్లు ముస్లిం యూత్ సొసైటీ సభ్యులు షేక్ చోటు సయ్యద్ ముక్తియార్ షేక్ షరీఫ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావును పరామర్శించిన బిజెపి నాయకులు



**కొయ్యూరు అల్లూరు జిల్లా జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ బిజెపి పార్టీ పాడేరు నియోజకవర్గం కన్వీనర్ కూడా కృష్ణారావును మండల బిజెపి పార్టీ నాయకులు విశాఖ కేజీహెచ్ లో శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో విశాఖ కింగ్ జార్జ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు అన్న విషయం తెలుసుకొని కూడా కృష్ణారావును అల్లూరి జిల్లా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమిల రాజు, కొయ్యూరు మండల కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రిమూల చంద్రరావు కొయ్యూరు మండల బిజెపి పార్టీ పూర్వపు ప్రధాన కార్యదర్శి వీరబాబు పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ త్వరితగతిన అన్న ఆరోగ్యం నుండి కోలుకొని ప్రజా జీవితంలో కొనసాగించాలని అలాగే మనోధైర్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు

## మనువాదాన్ని కాలదన్ని మహిళలకు అక్షరాలు నేర్పిన సావిత్రిబాయి పూలే

**ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్య**





**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మనువాదాన్ని కాలదన్ని మహిళలకు అక్షరాలు నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని పి మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలో వివిధ పాఠశాలల్లో జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పి మాకవరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్య మాట్లాడుతూ 18 31 జనవరి 31న జన్మించిన సావిత్రిబాయి పూలే 18 97 మార్చి 10న మృత్యువాత పడిందన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చిన్నతనంలోనే పెళ్లి అయిన చదువు కొనసాగిస్తూ తొలి ఉపాధ్యాయురాలుగా ఎదిగిందని తెలిపారు. సామాజిక కార్యకర్తగా రచయితగా ఉంటూ మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించాలని సంకల్పంతో 1848లో పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించడం జరిగిందన్నారు. ఆమె స్ఫూర్తిని తీసుకొని నేడు మహిళలు ఉపాధ్యాయులుగా అనేకమంది కొనసాగుతున్నారన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు అందరూ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సంధ్యను దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారి పద్మ లక్ష్మీదేవి శ్రీదేవి ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## పంచాయతీ నిధులతో పాఠశాల షెడ్డు నిర్మాణం

**సర్పంచ్ కి ముడి సత్యనారాయణ**



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** దశాబ్దాల కాలంగా పాఠశాలకు భవనం లేకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను దృష్టిలో ఉంచుకొని పంచాయతీ నిధులతో తాత్కాలిక షర్టు నిర్మాణం చేపట్టడం జరిగిందని సర బన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కిమిడి సత్యనారాయణ తెలిపారు. మండలంలో శరభన్నపాలెం పంచాయతీ మారుమూల గ్రామమైన సర మండ లో విద్యార్థులకు నిలువ నీళ్ల లేకుండా దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నందున రెండు లక్షల రూపాయలు పంచాయతీ నిధులతో తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అదేవిధంగా గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి 12 లక్షలు నిధులు మంజూరు కావడంతో వాటి పనులు కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దీంతో సరమండ గ్రామంలో విద్యార్థులకు వసతి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించేందుకు నూతన పాఠశాల భవనం నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ వెల్ఫేర్ అసిస్టెంట్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్ వాడొద్దు జీవితం నాశనం చేసుకోవద్దు

**కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు**





**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** డ్రగ్స్ రహిత సమాజం చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మండలంలో కాకరపాడు ఏపీఆర్ కళాశాల విద్యార్థులతో కళాశాల ప్రాంగణం నుండి కాకరపాడు జంక్షన్ వరకు భారీ ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు యువత వంటి జోలికి పోయి బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు డ్రగ్స్ వాడడం వల్ల సమాజంలో గుర్తింపు నోచుకోకపోవడమే కాకుండా కుటుంబ వ్యవస్థ కూడా విచ్ఛిన్నం అవుతుందని అన్నారు. డ్రగ్ నియంత్రణకు ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతుందని వివరించారు. డ్రగ్స్ వాడడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ ఉన్నత స్థానానికి బంగారు బాటలు వేసి కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ పాఠశాల ప్రిన్సిపాల్ జగన్ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 2025 వ సంవత్సరం పార్లమెంట్ లో ప్రోగ్రెస్...



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** భారత పార్లమెంట్ కు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంనుంచి ఎన్నికైన నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పి వి నరసింహరావు ప్రధాన మంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య గవర్నర్ గా, ఇలా అనేక మంది ప్రముఖ ఎంపీలు నంద్యాల కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. ఆ ప్రముఖులు చూపిన ఆదర్శ బాటలో పయనిస్తూ, నంద్యాల పార్లమెంట్ కీర్తి ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికీ తీసుకెళ్లి, అనునిత్యం ప్రజల సేవే పరమావదిగా పనిచేస్తూ, నంద్యాల పార్లమెంట్ ప్రజల సమస్యలు, ఆంధ్ర ప్రదేశ్, భారత ప్రజల సమస్యలు కూడా భారత పార్లమెంట్ లో గళమెత్తిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ లో అటెండెన్స్ 88 శాతం, డిబేట్స్ 13, ప్రశ్నలు 123, ముఖ్యమైన చర్చలు రైల్వే కూలీలకు సామాజిక భద్రత, బోయ వాల్మీకులను ఎస్. టీ. జాబితాలో చేర్చండని, వైసీపీ నాయకులు టీడీపీ మహిళా ప్రజా ప్రతినిధులపై చేసిన ఆరోపణలపై, పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ కవరేజ్ కోసం పార్లమెంట్ లో తన వాణి వినిపించారు. పార్లమెంట్ లో ముఖ్యమైన ప్రశ్నలు, ఎన్ ఎల్ ఈ ఎం మందుల లభ్యత, మాజీ సైనికుల సంక్షేమం, పి ఎం కె ఎస్ వై క్రింద నీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, మేరీ సక్ మొబైల్ ఇలా అనేక సమస్యలు భారత పార్లమెంట్ దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లడంవల్ల 2025 పోగ్రేస్ రిపోర్టు ఇలా ఉంది.

# దేవ స్థానం పరిపాలన భవనములో మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



**శ్రీశైలం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 08వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరుగనున్నాయి. మహాశివరాత్రి పర్వదినం ఫిబ్రవరి 15తేదీన రానున్నది. 11 రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించేందుకు ఈరోజు కార్యనిర్వహణాధికారి, యం. శ్రీనివాసరావు, దేవస్థానం యూనిట్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి మరియు జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో, ధర్మకర్తల మండలి సహకారంతో మహాశివరాత్రి ఏర్పాట్లన్నీ కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను కూలంకుషంగా చర్చించారు. ఆయా విభాగాధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని విభాగాలు కూడా ఇప్పటికే రూపొందింపజేసుకున్న ప్రణాళికను అనుసరించి ఏర్పాట్లన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 8న ప్రారంభమవుతున్నప్పటికీ భక్తులు ముందస్తుగానే క్షేత్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. అందుకే శివరాత్రి పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సంవత్సరం భక్తులరద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకే అన్నీ ఏర్పాట్లు కూడా గత సంవత్సరం కంటే కూడా అధికస్థాయిలో చేయాలన్నారు. ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోట కూడా అవకాశం మేరకు 20 నుండి30 శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు. పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైనచోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అటవీశాఖ వారి సహకారంతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో విశాలమైన ప్రాంగణం ఉండేటట్లుగా పైప్‌పెండాల్స్, షామియానాలు మొదలైనవాటిని వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలన్నారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాట్లు ఉండాలన్నారు. ముఖ్యంగా క్యూలైన్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. క్యూలైన్లన్నీ దృఢంగా ఉండేవిధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు ( మూత్రశాలలు మరియు మరుగుదొడ్లు) అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో మంచినీటిసరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రోజువారి నీటిసరఫరా సామర్థ్యాన్ని, బ్రహ్మోత్సవాలలో క్షేత్రానికి వచ్చే భక్తులరద్దీని బేరీజు వేసుకుంటూ తగు ముందస్తు జాగ్రత్తలో నీటిసరఫరా ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అవసరమైనచోట్ల అదనపు కుళాయిలను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి, ఎప్పటికప్పుడు చెత్తాచెదారాన్ని తొలగించే విధంగా పారిశుధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగు ఏర్పాట్లు, సామాన్ల భద్రపరుచుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈసారి అదనపు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచికబోర్డులు అధికసంఖ్యలో ఉండాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీమెష్ రక్షణ కంచెపాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాట్లు, పాతాళగంగమెట్లమార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైనవాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాదవితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత సంవత్సరం లడ్డు ప్రసాదాల వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి తగినన్నీ లడ్డు ప్రసాదాలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వున్న కౌంటర్లకు అదనంగా మరో 20 లడ్డుకౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం 30 లడ్డు ప్రసాదాలకౌంటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.



# గోవాడ శ్రీబాల కోటేశ్వర స్వామివారి ఆలయా నికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక స్థానం ఉంది: ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

చెరుకుపల్లి, అమర్తలూరు

**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచిన ఆలయాల్లో గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవాలయం కూడా ప్రత్యేక స్థానం కలిగి ఉందని వేమూరు నియోజకవర్గం శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. శనివారం ఆలయంలో ఆలయ పాలకవర్గం నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ అధికారి ఎంవీఎస్ వర్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాక్కా ఆనందబాబు మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నానని ఆలయం ఆలయ ప్రధాన అర్చకుడు స్వర్ణ వెంకట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందిందన్నారు. ఆలయంలో ప్రస్తుత అర్చకులు నిత్య పూజా కార్యక్రమాలు నిర్విరామంగా చేస్తుండటం మరింత వైభవాన్ని పెంచిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ చైర్మన్గా ఎన్నికైన పావులూరి రమేష్, 11 మంది డైరెక్టర్లతో కలిపి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఈవో వర్మతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని రాబోవు మహాశివరాత్రి ఘనంగా ఏర్పాట్లను ఇప్పటినుండే పూర్తి స్థాయిలో చేపట్టాలని సూచించారు. బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజరీ సెక్రటరీగా ఎంపికైన మల్లాది రామకృష్ణ, కార్యాలయం సెక్రటరీగా ఎంపికైన ఆరేపల్లి నాగ పార్వతి, డీసీ చైర్మన్ ఎంఆర్కె మూర్తి, రాష్ట్ర నాయకులు దివి రాంబాబు, సొంటి సుబ్బయ్య,, జనసేన నాయకులు మొఖమాటం పృథ్వి లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువాలు- పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ పాలకవర్గ సభ్యులు తమ ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కు, మండల ప్రజాప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు రావూరి ఆంజనేయులు, మొఖమాటం శ్రీనివాసరావు , గ్రామ సర్పంచ్ మండవ విజయలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి రవీంద్ర, ఆలయ అర్చకులు చావలి శ్రీధర్ శర్మ, మల్లెల కృష్ణమూర్తి, రెండు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,




# అమ్మలాంటి లాలనతో అక్షరాలు నేర్పించిన సావిత్రిబాయి పూలే జయంతి



**పుల్లల చెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భారతదేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలినాళ్ళ జీవితం పూలే భారతదేశంలోని బాంబే ప్రెసిడెన్సీ ఇప్పుడు మహారాష్ట్ర రాష్ట్రంలో ఉంది లోని నైగావ్ అనే చిన్న గ్రామంలో జన్మించారు . ఆ సమయంలో సర్వసాధారణంగా, ఆమె తొమ్మిదేళ్ల వయసులో జ్యోతిరావు పూలేను వివాహం చేసుకుంది మరియు ఆమె అతనితో నివసించడానికి పూనా ఇప్పుడు పూణే కు వెళ్లింది. ఆ సమయంలో స్వయంగా చిన్నపిల్లవాడైన జ్యోతిరావు పూలే ప్రాథమిక విద్యను అభ్యసించారు . తన భార్య నేర్చుకోవాలనే ఉత్సాహానికి ఆయన ముగ్ధుడై ఆమెకు చదవడం మరియు వ్రాయడం నేర్పించారు. తరువాత సావిత్రిబాయి పూలే అహ్మద్ నగర్ ఇప్పుడు అహల్యానగర్ మరియు పూనాలోని క్రైస్తవ మిషనరీలు నిర్వహిస్తున్న సంస్థలలో విద్యావేత్తగా శిక్షణ పొందారు. ఆమె 1847 లో అర్హత కలిగిన ఉపాధ్యాయురాలిగా మారింది. అలాగే ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే (జననం జనవరి 3,) 1831, నైగావ్ ఇప్పుడు మహారాష్ట్ర రాష్ట్రంలో ఉంది. భారతదేశం - మార్చి 10, 1897న పూణే ఇప్పుడు పూణే లో మరణించారు. భారతదేశంలోని మహిళలకు విద్యకు మార్గదర్శకురాలు మరియు సామాజిక సంస్కర్త . ఆమె భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరు మరియు ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలిసి బాలికల కోసం అనేక పాఠశాలలను ప్రారంభించారు . సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి 1873లో జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ సత్య అన్వేషకుల సంఘం లో కూడా ఆమె కీలక పాత్ర పోషించారు. పూలేలు కలిసి కుల సోపానక్రమం మరియు వివక్షను సవాలు చేశారు. భారతదేశంలో మహిళా సాధికారత మరియు స్త్రీవాదానికి సావిత్రిబాయి పూలేను తరచుగా ఆదర్శంగా పేర్కొంటారు . అలాగే విద్యార్థులు గొప్పగా చదివి సావిత్రి బాయి పూలే లాగా గొప్పవారు కావాలని ప్రిన్సిపల్ మేడం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా సురసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలు బ్రోచర్ ఆవిష్కరించిన. ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం పరిధిలో ఎస్.యానం బీచ్ లో 2026 సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని అమలాపురం శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయం నందు సూరసేన యానం ఆంధ్ర గోవా కోకో బీచ్ సంక్రాంతి సంబరాలకు సంబంధించిన బ్రోచర్ ను అమలాపురం పార్లమెంటు సభ్యులు శ్రీ గంటి హరీష్ గారితో కలిసి ఆయన ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగగా ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. పండుగకి వచ్చే అతిధులు అందరికీ కూడా ఏ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పండుగ మూడు రోజులు ఆహ్లాద వాతావరణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. పార్లమెంటు సభ్యులు హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఎస్ యానం సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ పండుగ ప్రకటించినందుకు ముఖ్యమంత్రి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డి సి ఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి , ఆర్డీఎస్ ప్రసాద్, కంకటల రామం, కడలి వెంకటేశ్వర్రావు, పెచ్చెట్టి విజయలక్ష్మి, గంధం పల్లంరాజు, చిక్కాల గణేష్, బొర్రా వెంకటేశ్వరరావు,చింతా శంకరమూర్తి, బొర్రా వెంకటేశ్వరరావు, యాళ్ళ సతీష్, గండి దేవి హారిక స్వామి, గొల్ల కోటి విజయలక్ష్మి, నాగమానస, కంచిపల్లి అబ్బులు, యెదిడ శ్రీను, కర్రి రామస్వామి, గుత్తుల నాగేశ్వరరావు, నల్లా చిట్టి, నల్లా స్వామి, ఈతకోట నాగేశ్వరరావు, మాద మాధవి, బొర్రా ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు






# ఎం న్ డి కే పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పుల్లల చెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మనువాదాన్ని కాలదన్ని మహిళలకు అక్షరాలు నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని పుల్లలచెరువు ఎం ఎన్ డి కే ప్రధానోపాధ్యాయులు వేముల వీరయ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని ఎం ఎన్ డి కె పాఠశాలల్లో జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా ఎం ఎన్ డి కే పాఠశాల ప్రధానోపాధ్యాయ వేముల వీరయ్య మాట్లాడుతూ 18 31 జనవరి 31న జన్మించిన సావిత్రిబాయి పూలే 18 97 మార్చి 10న మృత్యువాత పడిందన్నారు. తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో చిన్నతనంలోనే పెళ్లి అయిన చదువు కొనసాగిస్తూ తొలి ఉపాధ్యాయురాలుగా ఎదిగిందని తెలిపారు. సామాజిక కార్యకర్తగా రచయితగా ఉంటూ మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించాలని సంకల్పంతో 1848లో పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు విద్యను అందించడం జరిగిందన్నారు. ఆమె స్ఫూర్తిని తీసుకొని నేడు మహిళలు ఉపాధ్యాయులుగా అనేకమంది కొనసాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల వీరయ్య ,, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..



# దేవనకొండ మండల కేంద్రము నందు రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించాలి.



**దేవనకొండ జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన దేవనకొండ నందు స్టేట్ బ్యాంకు నుండి భారత్ పెట్రోల్ బంకు వరకు ప్రధాన రహదారిపై ఉన్న మట్టిని తొలగించాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వి. రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్ లు డిమాండ్ చేశారు. శనివారం దేవనకొండ మండల కేంద్రం నందు ప్రధాన రహదారులను సీపీఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ ప్రధాన రహదారులపై మట్టి ఉన్నందువలన వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కర్నూల్ రోడ్ లో ప్రధాన రహదారిపై భారత్ పెట్రోల్ బంక్ వరకు రాకపోకలకు ముళ్ళకంపలు ఉండడం వలన వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. కావున ప్రధాన రహదారిపై ఉన్న మట్టిని, ముళ్లకంపలను తొలగించి వాహనదారులకు ప్రయాణికులకు ఉన్న ఇబ్బందులు తొలగించాలని విద్యార్థి, యువజన సంఘాలుగా కోరారు. అనంతరం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి జి.రాముడు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరికి శుభాకాంక్షలు





**పుల్లల చెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొట్ల గోవిందు తాడేపల్లి ఎస్.ఆర్. కన్వెన్షన్ లో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని నాదెండ్ల బ్రహ్మం చౌదరినీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డైరెక్టర్లు మార్కాపురం నుండి గోపినాథ్ , మరియు సజ్జా అజయ్ కి పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొట్ల గోవిందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . అలాగే పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్రా ష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరినీ డైరెక్టర్లు మార్కాపురం నుండి గోపినాథ్ , మరియు సజ్జా అజయ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , ,గద్దె మల్లయ్య,సిద్దన్నపాలెం సుబ్బారావు,అమాని గుడిపాడు టీడీపీ నాయకులు గాలెయ్య , సుధాకర్,జాను,సుబ్బారాయుడు, కిష్టయ్య,పాల్గొని అభినందలు తెలియజేసినారు.

# జ్యోతుల శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసిన శంఖవరం ప్రెస్ క్లబ్ సభ్యులు



**శంఖవరం, జనవరి 3,(అఖండభూమి న్యూస్)** : శంకవరం మండలం మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు రేలంగి దొరబాబు, కార్యదర్శి గుణపర్తి అపురూప్ ఆధ్వర్యంలో శనివారం కత్తిపూడి లోని సాయి ప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాస్ రేలంగి దొరబాబు, గుణపర్తి అపురూప్ కు సాలు వాలుకప్పి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతుల మాట్లాడుతూ సమాజ శ్రేయస్సులో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్లు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జక్కల నాగ సత్యనారాయణ, పులి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, పర్వత రామకృష్ణ, నక్క శ్రీనివాస్, నాగేశ్వరరావు, కోలాచందర్రావు, బైరా రామారావు, తాతాజీ, మేకల కృష్ణ పాల్గొన్నారు.

# జనార్ధన స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా... ఎమ్మెల్యే బండారు.

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

**ఆలమూరు, జనవరి 3(అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలయంలో ధనుర్మాసం శనివారం పర్వదిన సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బండారును ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరేంద్ర కుమార్, ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరఆచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారుకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబును ప్రత్యేకంగా అభినందించి ఎమ్మెల్యే బండారు సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి పాపారావు, వంటిపల్లి సతీష్ కుమార్, ఈదల రాంబాబు, బొబ్బా రాంబాబు, ఈదల నల్లబాబు, రామానుజనుల శేషగిరిరావు, కేతా రాంబాబు, మానేపల్లి శ్రీనివాస్, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# అర్బన్ హెల్త్ సెంటర్‌లో డాక్టర్లు లేక పేద ప్రజలకు అవస్థలు.




**నందికొట్కూరు, జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని పగిడ్యాల రోడ్డు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్%-%03లో శనివారం వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన రోగులు ఆసుపత్రికి చేరుకున్నా, అక్కడ వైద్యులు లేక కుర్చీలు ఖాళీగా దర్శనమించడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యం సరిగా లేక వచ్చిన రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చి, చివరకు చికిత్స లేకుండానే వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది. గతంలో జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ, సంబంధిత మెడికల్ ఆఫీసర్ పనితీరులో ఎలాంటి మార్పు కనిపించడం లేదని విమర్శలు వెలువెతతుతున్నాయి, వైద్యుల గైర్హాజరుతో పేద మరియు మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్న సుబ్బారావుపేట అర్బన్ హెల్త్ సెంటర్, పగిడ్యాల రోడ్డు 03 పరిధిలోని కాలనీవాసులు మరియు ప్రజా సంఘాల నాయకులు, ఈ నిర్లక్ష్యంపై తక్షణమే స్పందించి సంబంధిత మెడికల్ ఆఫీసర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారులను కోరారు.

# “సావిత్రిబాయిపూలే “ జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు... పి. వి. రావు మాల మహానాడు తాలూకా

**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, ఆడపిల్ల చదువుకోవాలని మరియు మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు... పి. వి. రావు మాల మహానాడు తాలూకా నందికొట్కూరు.



అఖండ భూమి

ఆదివారం 04-01-2026

## భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు నర్సీపట్నంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సీపట్నం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మరియు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ గారు ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు, తరువాత పాఠశాల ఉపాధ్యాయురాలు కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే అని భారతదేశంలో ఆ రోజుల్లో పురుష ఆధిక్యత మరియు ఉన్నత వర్గాల ఆధిక్యత ఎక్కువ ఉండేదని, ఈ క్రమంలో క్రింది స్థాయి బాలికలు విద్యకు దూరంగా ఉండే ఉండేవారు అలాంటి వాళ్ల కోసం పూణేలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాలను నిర్మించి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు పొందేరని ఈ క్రమంలో ఆమె ఉన్నత వర్గాలు చేత ఎన్నో అవమానాలు, దాడులు, తీవ్ర ఆటంకాలు ఎదుర్కొని దృఢమైన మహిళ ఎలా ఉండాలో చూపించారని తెలియజేశారు ఆ రోజుల్లో మహారాష్ట్ర లో ప్లేగు వ్యాధి ద్వారా ఎంతోమంది బాధపడుతూ ఉంటే వాళ్లకు స్వయంగా ఈమె చికిత్స చేసేవారని చివరకు ఆమె ప్లేగు వ్యాధి ద్వారా మరణించారని తెలియజేశారు ప్రస్తుత మహిళలు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర తెలుసుకొని ఆమె బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండల మరియు పట్టణ అధ్యక్షులు బొలెం అప్పన్న దొర, నిద్ర శ్రీనివాసరావు, బొలెం శివ,గవిరెడ్డి త్రినాథ్ కళాశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ రాజేశ్వరి, ఎం సతీష్, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## హర్యానా జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఏపీ జట్టుకు అభినందనలు

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ





**నాతవరం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 6వ తేదీ నుంచి హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ జట్టుకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ శనివారం అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన 36 మంది క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారని, వారంతా ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. అనంతరం రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా సమానమైన దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలు కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, ఉజ్వలమైన భవిష్యత్తుకు దారి చూపుతాయని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా పెట్టుకుని కష్టపడి ముందుకు సాగితే తప్పకుండా విజయాలు సాధిస్తారని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, నాయకులు నాతవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు శేఖర్ కొండబాబు, శెట్టిలోవ, తదితరులు పాల్గొన్నారు

## గొప్ప సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే

మానుకొండ శ్రీనివాస్ రెడ్డి



**పుల్లల చెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** అణచివేతకు గురైన వర్గాల విద్య, మహిళా సాధికారత కోసం తన జీవితాన్నే అంకితం చేసిన భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్స్ పాల్, తంగిరాల అంజి రెడ్డి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా, గొప్ప సామాజిక సంస్కర్త, కవయిత్రి కూడా అని తెలిపారు. ఆమె తన భర్త మహాత్మా జ్యోతీరావ్ పూలేతో కలిసి 19వ శతాబ్దంలో మహిళల విద్య, అణచివేతకు గురైన వర్గాల విద్య కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు.స్త్రీలు చదువుకోవడం అపరాధంగా భావించిన కాలంలోనే ధైర్యంగా ముందుకు వచ్చి, బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించడం ఆమె చేసిన గొప్ప విప్లవాత్మక చర్యగా పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేని సమాన సమాజ నిర్మాణమే ఆమె జీవిత లక్ష్యమని, మహిళల హక్కులు, సామాజిక సమానత్వం కోసం ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొంటూ ఉద్యమించిన మహనీయురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారన్నారు.ఆమె చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని, ముఖ్యంగా విద్యార్థులు ఆమె జీవితం నుంచి ప్రేరణ పొందుతూ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని గ్రహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని సావిత్రిబాయి పూలే ఆశయాలను స్మరించుకున్నారు.



## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మంకి శుభాకాంక్షలు

**పుల్లల చెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పుల్లలచెరువు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడికొండ అనిల్ కుమార్ , మిట్టపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెమలిపురి సురేష్

## సావిత్రిబాయి పూలేని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలి: పుణ్యమంతుల రజిని










**ముమ్మిడివరం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** సావిత్రిబాయి పూలే గారి 194 జయంతి మహోత్సవ కార్యక్రమం మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్పర్సన్ పుణ్యమంతుల రజని అధ్యక్షతన గవర్నమెంట్ హై స్కూల్ అనాతవరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి కె. మాధవి గారు మరియు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ హాజరై సావిత్రిబాయి సేవలను కొనియాడారు. ప్రతీ మహిళ సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థినిలు అందరూ చక్కగా చదువుకొని ఆత్మస్థైర్యంతో ధైర్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ తరపున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సావిత్రిబాయి జన్మదినం పురస్కరించుకొని వివిధ మండలాలలోని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న 18 మంది ఉపాధ్యాయినీలను ఉత్తమ ఉపాధ్యాయినీలుగా గుర్తించి అవార్డులతో ఫౌండేషన్ తరపున మెమొంటోలుతో, దుశాలువాలతో, సర్టిఫికెట్ లు ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో డాక్టర్ ఎం.ఏ.కే భీమారావు, ముమ్మిడివరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వడ్డీ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె. రాధ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగ్గంపేట గ్రామపంచాయతీ సిబ్బంది 40 మందికి నూతన వస్త్రాలు, నగదు పంపిణీ చేసిన జీను మణిబాబు, ఎస్ ఎస్ అప్పలరాజు,కుటమి నాయకులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీ శివ, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాయతీ సిబ్బందికి నూతన సంవత్సరం, సంక్రాంతి పురస్కరించుకుని 40 మంది సిబ్బందికి నూతన వస్త్రాలు నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి హాజరై పంచాయతీ సిబ్బంది అందరికీ నూతన వస్త్రాలు, ఒక్కొక్కరికి 600 రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణిబాబు, అప్పలరాజు మాట్లాడుతూ దేశ ప్రగతికి పంచాయతీలే పట్టుకొమ్మలని భావించి కూటమి ప్రభుత్వం పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తుందని ముఖ్యంగా ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు వంటి మౌలిక వస్తువులు కల్పిస్తున్నారని జగ్గంపేట గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా జగ్గంపేటలో నాయకులందరూ కృషి చేస్తున్నారని నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా జగ్గంపేట గ్రామపంచాయతీ అన్ని విభాగాల సిబ్బందికి నూతన వస్త్రాలు నగదు పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బందారు రాజా, రాయి సాయి, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, బందారు నాని, ముక్కాపాలు బాబు, చేలికాని హరిగోపాల్, మొరుకుర్తి రాజు, వాకారెడ్డి, జగ్గంపేట గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షణ మన బాధ్యత సత్యానందగిరి స్వామి పిలుపు



**కాట్రేనికోన జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం సిర్ర యానం గ్రామంలో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరిగినది ఈ సమ్మేళనంలో విశిష్ట అతిథిగా పేరవరం శ్రీ సద్గురు శ్రీకృష్ణ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సత్యానందగిరి స్వామీజీ వారు ధర్మాన్ని ఆచరిస్తూ ధర్మాన్ని రక్షించినప్పుడే మనమందరము సురక్షితంగా ఉంటాము మన దేశం బాగుంటుంది దేశ సరిహద్దుల్లో జవానులు దేశాన్ని రక్షిస్తుంటే మనం ఈ ధర్మాన్ని రక్షించుకోవాలి అప్పుడే దేశం సురక్షితంగా ఉంటుంది తీర ప్రాంతాలలో అన్యమతస్తులు మతమార్పిడికి ఎక్కువ ప్రయత్నాలు చేస్తున్నారు వారిని అడ్డుకొని మన ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు ముమ్మిడివరం సంఘచాలక్ పి.కృష్ణమరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించి భూమిని కాపాడుకోవాలి అన్నారు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ కనకారావు మాట్లాడుతూ కుటుంబ విలువలు కాపాడుకుంటూ మన పిల్లలకు సంస్కృతి సాంప్రదాయాలు అలవరుస్తూ చదువుతోపాటు భగవద్గీత రామాయణం మొదలగు గ్రంథాలను చదవడం వారికి అలవాటు చేయాలన్నారు సమాజంలో సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గతంలో దేవాలయాలు నిర్మించి దేవాలయ కేంద్రముగా అనేక ధార్మిక కార్యక్రమాలు చేస్తూ అందరిని మమేకం చేయడం జరుగుతుందన్నారు సంస్థ నిర్మించిన దేవాలయ కేంద్రముగా బాల వికాస్ కేంద్రాలను ప్రారంభించి పిల్లలకు చదువుతోపాటు సంస్కారాలు ఆచారాలు ఆధ్యాత్మిక విషయాలను వారికి అలవాటు చేయడం జరుగుతుందన్నారు బాల వికాస్ విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శన అద్భుతంగా ఉందని ఆధ్యాత్మిక సేవకులు గ్రంధి నానాజీ అన్నారు గ్రామ సర్పంచ్ ఓలేటి మంగాదేవి నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల తీర ప్రాంత గ్రామాలకు కూడా స్వామీజీని తీసుకొచ్చి హిందుత్వం గురించి చక్కగా తెలియజేసిన స్వామీజీకి ఆర్ఎస్ఎస్ వారికి మరియు ఎస్ ఎస్ ఎఫ్ ధార్మిక సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగాని నరసింహా మూర్తి గ్రామ పెద్దలు అంగాన్ని కామేశ్వరరావు పాలపు నాగేశ్వరరావు తాడి మహేష్ అర్ధాన్ని సత్యం అంకాని శ్రీను సంఘాని అన్నవరం కోలామీరయ్య మల్లాడి మహాలక్ష్మి పాలెపు ధనలక్ష్మిపతిరావు ప్రసంగి వెంకట్రావు పాలెపుశ్రీరాములు, కృష్ణ సంఘాన్ని ధన కుమారి కాలాడి దేవి కర్రి సత్యవతి పాలెపు లక్ష్మీనారాయణ అంగాని రామలక్ష్మి నాగిడి మంగాదేవి ఏలూరి రాంబాబు మట్ట సూరిబాబు గుత్తుల భైరవమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బందవీధి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని అస్వస్థత.





పునరావృత ఘటనలపై ఆందోళన.

వైద్య బృందం హాస్టల్ పరిశీలన.

**జి మాడుగుల జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఓ విద్యార్థిని శనివారం తీవ్ర అస్వస్థతకు గురైంది. పాఠశాలలోనే కళ్లుతిరిగి కింద పడిపోవడంతో తోటి విద్యార్థులు వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. అప్రమత్తమైన సిబ్బంది విద్యార్థినిని తక్షణమే జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగుపడడంతో పాఠశాల వర్గాలు, తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం హుటాహుటిన జి.మాడుగుల పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్ వైద్య సిబ్బంది బందవీధి ఆశ్రమ బాలికల పాఠశాలకు చేరుకొని మిగిలిన విద్యార్థులను పరీక్షించారు. కామెర్లతో బాధపడుతున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరం తో బాధపడుతున్న 02, , జలుబు బాధితులకు22, చర్మ వ్యాధులు 12, విరోచనాలు 06, కడుపు నొప్పి 04, కళ్ళ కలకలు 02, నోటి పూతలు 06, తల నొప్పి తో బాధపడుతున్న 07 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. అయితే, గతంలో ఇదే తరహాలో మరో విద్యార్థిని కళ్లుతిరిగి పడిపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురై మృత్యువాత పడిన ఘటనను స్థానికులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యమే నిండు ప్రాణం పోవడానికి కారణమైందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాంటి దుర్ఘటన మళ్లీ చోటుచేసుకోవడం పట్ల విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు సక్రమంగా పోషకాహారం అందించకపోవడం, మెనూ ప్రకారం భోజనాలు పెట్టకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వైద్య తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ, సంక్షేమ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## మల్లన్న సన్నిధిలో ఆరుద్రోత్సవం..!





**శ్రీశైలం జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** సంప్రదాయబద్ధంగా వార్షిక ఆరుద్రోత్సవంనిన్న రాత్రి శ్రీస్వామివార్లకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఈ రోజు వేకువజామున శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తుల ఉత్తర ద్వార దర్శనం, ఉత్సవంలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ, గ్రామోత్సవం ధనుర్మాసంలో వచ్చే ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించబడింది. ఈ ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్ర నక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవంగా జరిపించబడుతోంది. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ స్వామివారికి మహాన్యాసపూర్వక లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించబడ్డాయి. శ్రీ స్వామివార్ల ప్రాత:కాల పూజల అనంతరం ఉత్సవంలో భాగంగానే నందివాహన సేవ, స్వామివార్ల ఊరేగింపు జరిపించబడ్డాయి. కాగా ఈ ఉత్సవంలో భాగంగా ఉత్సవం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా గణపతిపూజ జరిపించబడింది. తరువాత లోక కల్యాణం కోసం నిర్వహించబడే ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికి సుఖసంతోషాలు కలగాలని, సంకల్పం చేయబడింది. అనంతరం మహన్యాసాన్ని జరిపి శ్రీ స్వామివారికి లింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, పలు ఫలరసాలతోనూ, ఆలయప్రాంగణంలోని మల్లికాగుండ పుణ్యజలంతోనూ ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. తరువాత స్వామివారికి అన్నాభిషేకం జరిపించబడింది. అనంతరం పలు రకాల పుష్పాలతో, బిల్వదళాలతో స్వామివారికి విశేషపూజలు జరిపించబడ్డాయి. వేకువజామునమంగళవాయిద్యాల అనంతరం . సుప్రభాతసేవ, నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాత:కాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. తరువాత ఉత్సవమూర్తుల ఉత్తరద్వార దర్శనం కల్పించబడింది. అనంతరం నందివాహన సేవ జరిపించబడింది. తరువాత గ్రామోత్సవం జరిపించబడింది. కాగా ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున వార్షిక ఆరుద్రోత్సవం రోజున, ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు. గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున బలిపీఠం సమీపంలో, వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది.స్వర్ణరథారూఢులైన స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని స్వర్ణరథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమములో పలు కళా బృందాల కోలాటం, తాళం భజన, డోలు వాయిద్యం మొదలైన కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

## మానేపల్ల పాఠశాలను అకస్మకతనికి విద్యాశాఖ అధికారులు ఎం వెంకట భాస్కర్ ఎం జె ఇందిరా ప్రసాద్





**పుల్లలచెరువు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామం పాఠశాలను శనివారం ఆకస్మకతానికి చేసిన మండల విద్యాశాఖ అధికారులు ఎం వెంకట భాస్కర్ ఎం జె ఇందిరా ప్రసాద్ తనిఖీని లో భాగంగా పాఠశాల రికార్డులను,ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రోగ్రాం ను పరిశీలించారు. విద్యార్థుల విద్యా స్థాయి, బోధనా ప్రమాణాలు, మౌలిక వసతుల వినియోగంపై ఆమే సమగ్రంగా పరిశీలించారు. సందర్శనలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేశారు. భోజనశాల పరిశుభ్రత, అన్నం%- కూరల నాణ్యత, వంటశాల నిర్వహణను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. తరువాత పది తరగతి విద్యార్థులతో సమావేశమై వారి చదువుల పురోగతి, పబ్లిక్ పరీక్షల సిద్ధతపై ఆరా తీశారు. ముఖ్యమైన ప్రశ్నలను అడిగి వారి అవగాహనను అంచనా వేసి, రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు క్రమబద్ధమైన అభ్యాసం అత్యవసరం అని సూచించారు. ప్రతిరోజూ మోడల్ పేపర్లు ప్రాక్టీస్ చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు)

### హాజరై ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు జిల్లా తాడేపల్లి లోని ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, డైరెక్టర్ గా 14 మంది ప్రమాణ స్వీకారం చేశారు. కాకినాడ జిల్లా నుండి జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహనరావు) కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోతుల మోహనరావు కు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి లను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మోహన రావు ఎమ్మెల్యే జ్యోతుల కు కృతజ్ఞతలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అంతఃకరణ శుద్ధితో పనిచేసి కమ్మ కులంలో గల పేదల



చదువులకు వారి సంక్షేమ అభివృద్ధికి చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరితో కలిసికృషి చేస్తానని నాపై నమ్మకంతో నాకు ఈ పదవి



అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, టిడిపి ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్ కు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం నుంచి 30 కార్లలో మోహన్ రావు స్నేహితులు, సన్నిహితులు, అభిమానులు, గండేపల్లి మండలం నుంచి కూటమి నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి విజయవాడ వెళ్లారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే గారి 195 వ జయంతి

### సావిత్రిబాయి పూలే గారిని మహిళ లు ఆదర్శంగా తీసుకోవాలి సిఐ వై ఆర్ కె శ్రీనివాస్

**జగ్గంపేట జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పరివర్తన స్థలములో వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి కార్యక్రమం కు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి వి ఎస్ రంగారావు సభా అధ్యక్షత వహించినారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఒ ఎం పూర్ణిమ ఎ పి ఈపిడిసియల్ జగ్గంపేట ఎ ఈ ఈ మాధురి లు సావిత్రిబాయి పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు అనంతరం మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మహిళలపై ఎంతో వివక్షుతున్నటువంటి రోజులలో ఎంతో సాహసం చేసి భర్త సహకారంతో విద్యను ప్రారంభించి సనాతన ధర్మ సంకెళ్లు సేధించి భారతదేశ జనాభాలో సగ భాగం ఉన్న స్త్రీలకు విద్య అందేందుకు కృషిచేసి అసమానతకు గురవుతున్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజలను తన పిల్లలు గా భావించి పిల్లలను కనకుండా తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే గారని ఆమెను ఆదర్శంగా తీసుకుని ఈరోజు మహిళలందరూ ఉన్నత స్థాయిలో ఉన్నామని అన్నారు వంటింటికి పరిమితమైనటువంటి మహిళలను సమాజంలో అభివృద్ధి చెందాలని విద్య వైపున మల్లించి మహిళలందరినీ విద్య బాటలో పయనించేలా



చేసినారు ఆమె ఎన్నో అవమానాలు ఎదుర్కొని దేశంలోనే మొదటి ఉపాధ్యాయులగా ఖ్యాతి పొందినారు అని అన్నారు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు తొమ్మిదో సంవత్సరంలోనే వివాహం జరిగింది వివాహం అనంతరం తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యను నేర్చుకొని సమాజంలో ఉన్నటువంటి ప్రతి మహిళకు విద్య అందాలి అని స్కూలు ఏర్పాటు చేసినారు ఆ స్కూల్ లోకి వెళ్లే దారిలో ఆమెపై బురద పేడ చల్లి ఆటంకపరిచడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు కానీ అటువంటి ఏమి పట్టించుకోకుండా తన విధిని సక్రమంగా నిర్వహించి ఈరోజు యావత్ భారతదేశం లో ప్రతి మహిళ పురుషులతో పాటు



సమానంగా నడిచేలాగా తీర్చిదిద్దినారు అని అన్నారుఈ కార్యక్రమంలో డాక్టర్ బి సూరిబాబు ఆర్యన్ నాగసేన బోధి ఉపాధ్యాయులు ఉమా శ్రీదేవి, గీత, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వియ్యపు అప్పలస్వామి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పంచ కట్ల రామకృష్ణ జనసేన పార్టీ నాయకులు కురుమళ్ళ నాగేశ్వరరావు సబ్బి శ్రీనివాస్ సావిత్రిబాయి పూలే గారిని ఉద్దేశించి మాట్లాడినారు అనంతరం వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే గాని లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును మహిళా ఉపాధ్యాయులకు అందజేసినారు వందమంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థినిలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలి



### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, కళాశాలల్లో ఎ ఐ ఎఫ్ డి ఎస్, ఎ వి ఎస్ విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి దక్క కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సావిత్రిబాయి పూలే చిత్రానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎన్నో కష్టాలను నష్టాలను ఎదుర్కొని ఉపాధ్యాయురాలుగా బడుగు బలహీన వెనుకబడిన వర్గాలకు అక్షరాభ్యాసం అందించి మహిళలు చదువులో కూడా ఉన్నత స్థానాల్లో ఉండొచ్చుని ప్రతి మహిళలో ధైర్యం నింపి ఆదర్శంగా సావిత్రిబాయి పూలే నిలిచారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి మీయొక్క గమ్యాలను చేరాలని పిలుపు నిచ్చారు. బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు, ఉపాధ్యాయులు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నాకు తెలియజేయాలని ఎంపీ శబరి తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, పాఠశాల విద్యార్థినుల చేత బైరెడ్డి శబరి పుట్టినరోజు కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో , నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ లాలు, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు, టిడిపి నాయకులు, బెస్త అశోక్ కుమార్ ( %ూ×ఖీఱూ% నియోజకవర్గ కార్యదర్శి ), %చీఱఖ% పాలెం బైరెడ్డి యూత్ మేఘనాథ్ , స్వామినాథం , సంతోష్ పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్....

**భువనగిరి జనవరి 3. (అఖండభూమి న్యూస్):** అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ అన్నారు. శనివారం నాడు ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఉదయం పోలీసులు ప్రివెంటివ్ అరెస్టు చేసి, పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవరు ఎక్కడం లేదని అన్నారు. దీనితో ఆటో డ్రైవర్లు తమ పిల్లల పాఠశాల ఫీజులు, ఇంటి అద్దెలు, ఆటో ఫైనాన్స్ వాయిదాలు కట్టలేక, కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి, దుర్భరమైన జీవితాలు



గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేకుంటే ఆటో డ్రైవర్ల ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు అదుపులో తీసుకున్న వారిలో జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘనబోయిన వెంకటేష్ (రాణా), జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు....

# ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### జనవరి3 నుండి జిల్లావ్యాప్తంగా 9వ తేదీ వరకు జరుగు ప్రచార జాతను జయప్రదం చేయండి

### కలవేన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**బెల్లంపల్లి జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** శతజయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రచార జాతను తాండూర్ మండలం ఐబిలో పార్టీ కార్యాలయంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య జేండా అవిష్కరణ చెయ్యడం జరిగింది.అనంతరం జేండా ఊపి జాతను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ అనంతరం వారు మాట్లాడుతూ.. భారత స్వాతంత్రం కోసం దున్నే వాడికే భూమి కావాలని భూమి కోసం భుక్తికోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం



పోరాటం చేసిన పార్టీ సిపిఐ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం చేసి సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణా త్యాగాలు చేసి తెలంగాణ విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు.ఈ కార్యక్రమంలో

**జాతకు నాయకత్వం వహిస్తున్న**

జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు,బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్,కార్యక్రమంలో పాల్గొన్నవారు.తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్,రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,ఇప్పకాయల లింగయ్య,కే.వీరభద్రయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు,మిట్టపల్లి శ్రీనివాస్,చిప్ప నర్సయ్య,జిల్లా సమితి సభ్యులు, సాలిగామ సంతోష్,బొంతల లక్ష్మీనారాయణ,ఆడెపు రాజమౌళి, గుండా చంద్ర మాణిక్యం,భయ్యా మొగిలి, కొంకల రాజేష్,వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య,కామెర దుర్గ రాజ్,తాండూర్ మండల నాయకులు, ప్రహ్లాద్,వాసాల నాగరాజ్,సిపిఐ నాయకులు,అక్కపెల్లి బాపు,దాసరి లక్ష్మి,తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు,తదితరులు పాల్గొన్నారు...

# ఇంద్ర కీలాద్రి పై వెలసిన కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలోని కనకదుర్గ అమ్మవారిని శనివారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు వారికి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థ ప్రసాదాలు అందించారు. సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆ లోకమాత కనకదుర్గమ్మ అమ్మవారి, ఆ పరమ శివుడి అవతారం మల్లేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని మానవాళికి ఏ విధమైన రుగ్మతలు రాకుండా కాశి కాపాడాలని కోరుకున్నామన్నారు.

# జాలర్లకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేసిన.... నంద్యాలఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం, కొత్తపల్లి మండలం సిద్ధేశ్వరం, జానాలగూడెం, సంగమేశ్వరం గ్రామాలకు చెందిన కృష్ణానదిపై ఆధారపడి జీవిస్తున్న జాలర్లు 30 మందికి లైఫ్ జాకెట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు. శనివారం నందికొట్కూరు పట్టణం లోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో మర బోటు నిర్వహణ సహాయకులకు గెయిల్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో దాదాపు రూ.లక్ష విలువ చేసే 30 లైఫ్ జాకెట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరం, సంగమేశ్వరం, జానాల గూడెం బలపాలతిప్పి గ్రామాల జాలర్లు వెంకటేశ్వర్లు, తిక్కస్వామి, సాలన్న, దాసరి వెంకటేష్, దేవదాసు, చెన్నయ్య, శేఖర్, మౌలాలి, గుడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు, జనవరి 3(అఖండ భూమి న్యూస్):** ధనుర్మాసం, ఆరుద్ర దర్శనం, పౌర్ణమి, శివముక్కోటి మహాపర్వదినం సందర్భంగా దక్షిణ భారతదేశంలో ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు భట్టీవిక్రమార్కేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న భట్టీశ్వరస్వామి వారి అన్నాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే బండారుకు పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బండారు అన్నాభిషేకం కార్యక్రమం దర్శించుకున్నారు. పార్వతీ సమేత భట్టీశ్వరస్వామి వారికి, పార్వతీ సమేత విక్రమార్కేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ, ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాల సంక్షేమానికి నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి శబరి నిధులు..



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎంపీ బైరెడ్డి శబరి నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయనున్నారు. గ్రామీణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు వినోదం, ఆరోగ్య సౌకర్యాలు కల్పించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పని ఒత్తిడితో ఉన్న పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ఇవి ఉపశమనంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఐలు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ కుటుంబాలకు అనుకూల వాతావరణం కల్పించడంలో భాగంగా ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులు సంబంధిత సిబ్బందికి సూచించారు.

# ఒక రోజు ముందుగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు.



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు సిటీ ఆటోనగర్ లోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి స్వగృహంలో శనివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు ఒక రోజు ముందుగానే అంబరానంటాయి. కర్నూలు జిల్లా కురువ, కురుబ మదారి కురువ, మదాసి కురువ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కురువ కళ్ళే శివ నారాయణ, 57 ఎస్సీ ఉపకులాల జాతీయ అధ్యక్షులు సిజి శివయ్య, కర్నూల్ నగర కమిటీ అధ్యక్షులు కురువ మద్దిలేటి శాంతి సీడ్స్, పెద్దపాడు మహేష్, కురువ సంఘం నాయకులు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగానే భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పెన్నిధి, ప్రజల ఆశా జ్యోతి, నిరంతర సేవకురాలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అని కొనియాడారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇల్లు భారీ జనసందోహం మధ్య కోలాహలంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలతో నిండిపోయింది.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ



**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మైలారిగూడెం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొండల్ రెడ్డి శనివారం నాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని క్యామ మల్లేశం చాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పోన్నాల లక్ష్మయ్యను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు....

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు




**బెల్లంపల్లి జనవరి 03(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ హబ్ మహనీయుల విగ్రహాల వద్ద పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుడిసెల శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం సావిత్రి బాయి 195 వ జయంతి ఉత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజన్న హాజరైన సందర్భంగా వారిని మహానుభావుల జ్ఞాపికతో వారిసాహిత్యాని అందించి ఘనంగాసన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజన్న మాట్లాడుతూ..ఆధునిక భారత దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి స్త్రీ విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకి రచయిత్రి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఇవే మా శుభాకాంక్షలని తెలియజేశారు.సావిత్రి బాయి 1831 జనవరి 13న పూణేలోని సతారా జిల్లా నాయిగాంలో వెనకబడిన మాలి కులంలో లక్ష్మి ఖశీడోజీ నేవాసే పాటిల్ మొదటి సంతానంగా జన్మించారు.అతి చిన్న వయసులోనే 9 సంవత్సరాల వయసులో 12 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం జరిగినది.సావిత్రి బాయికి జ్యోతిరావుపూలే విద్య నేర్పించారని అన్నారు.సావిత్రి బాయి తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అణగారిన వర్గాల కోసం ముఖ్యంగా స్త్రీల కోసం,స్త్రీ పురుషుల కులమతాలకు అతీతంగా విద్యనభ్యసించే హక్కు ఉండిందని,అందుకే అందరు చదవాలని అందరు సమానంగా బ్రతకాలని అనుసిద్దాం పరితపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి బాయి అని అన్నారు.నాటి నేటి సమాజంలో సావిత్రి బాయి ప్రాముఖ్యత చాలా గొప్పదని అన్నారు.1847లో తన భర్తతో కలిసి బాలికల కోసం పూణేలో మొట్ట మొదటి పాఠశాల నిర్వించారన్నారు.ఒక స్త్రీ పాఠశాల నడపడం అగ్రవర్ణాలకు నచ్చక ఆమె పాఠశాలకు వెళ్ళే సమయంలో ఆమెపై బురద చల్లడం పేడ నీళ్ళు చల్లడం చేసేవారు.కానీ సావిత్రి బాయి మరో చీర తీసుకువెళ్ళి పాఠశాలలో మార్చుకొని మళ్ళీ వచ్చేటప్పుడు ఆ పేడ బురద చీరతో వచ్చేదని కొందరు బెదిరింపులకు భౌతిక దాడులకు దిగేవారని వాటిని సైతం నెరవక పోయిందని ఎవరైనా అదిగితే నేను నా విధిని నిర్వహిస్తానని బదులిచ్చేది అని అన్నారు.వీరి స్యూర్ విథల్ వకీల్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్మాణం కోసం సహకరించారు.1852 లో మహిళా సేవా మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు.వితంతువుల పట్ల అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపించారన్నారన్నారు.అనాథ బాలబాలికలు అందరూ తన పిల్లలే అని భావించారు 1874లో ఒక వితంతువు కొడుకును దత్తత తీసుకొని అతనికి యశ్వంత్ అని పేరు పెట్టి పెంచి పెద్దచేసి డాక్టర్ గా చేశారు 1973 లోనే స్థాపించిన సత్యశోదక్ సమాజం మహిళా విభాగం పేరుతో వేలాది మందికి కులాంతర వివాహాలు జరిపించారన్నారు.

ప్రపంచ చరిత్రలోనే తన భర్తతో పాటు కలిసి నడిచిన ఆదర్శ సహచరిణిగా నిలిచిపోయారు.సావిత్రి బాయి తన జీవితాన్ని త్యాగం చేసి బాలికల కోసం విద్యాబోధనకు అంకితం అయ్యారు. సాంఘిక దురాచారాల కోసం పెద్దలతో గొడవ పడవలసి వచ్చిన భయపడేవారు కాదన్నారు.తన భర్త జ్యోతిరావు పూలే 1890లో మరణించగా అంత్యక్రియలు జరిపే క్రమంలో బంధువులు దత్తపుత్రుడు గొడవలు పడితే సావిత్రి బాయి తన భర్త చితికి నిప్పుపెట్టి అంత్యక్రియలు నిర్వహించినారు.ఆమె తెగువకు యావత్ ప్రపంచమే దిగ్భ్రాంతి చెందింది.చివరగా 1896-1897 లో పూణే లో కరువు ప్లేగు వ్యాధి ప్రబలడంతో ఆ ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ అదే ప్లేగు వ్యాధి సావిత్రి బాయికి సోకడంతో ఆమె ఆ ప్లేగు వ్యాధి తోనే 1887 మార్చి 10న మరణించారన్నారు.సావిత్రి బాయి మన మధ్య భౌతికంగా లేకపోయినా మనం ఆ మహా తల్లి సావిత్రి బాయి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళులు శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిసెల శ్రీహరి, రంగ ప్రశాంత్,సంకే రవి,జ్యోత్స్న, గుడిసెల చంద్ర మొగిలి,స్వామి,రవి రాజ్, రవి,తదితరులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ,జనవరి 3 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరీ పేట్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ అరుట్ల కవిత అనిల్, ఉప సర్పంచ్ రంగోలి సత్య గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే మొదటి మహిళా గురువు ఆమె త్యాగాలు పై భారత దేశ చరిత్రలో మహిళ ఉద్యమకారిణిగా బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో భావితరాలు మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ , కరోబార్ కిషన్ రావు, నిమ్మ లావణ్య, రంగు ఈశ్వర్ గౌడ్, నీల దేవరాజు, రంగోలి సత్య గౌడ్, నిఖిత, ఫిరంగి అశోక్, చంద్రారెడ్డి, అమరేందర్, భూసపురం కవిత, దేవునిపల్లి పూజిత, నిమ్మ దేవయ్య, పిట్ల స్వామి, జెడ్ పి హెచ్ ఎస్ ప్రైమరీ ఉపాధ్యాయులు, ఐకెపి, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రి బాయి జన్మదినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 3 (అఖండ భూమి న్యూస్);** ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానంఁకలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు. సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవశీ రాజు, జిల్లా అధికారులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన తీగల తిరుమల గౌడ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 3 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. పోస్ట్ మాస్టార్ సురేష్ కు, గడి కోట సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్లను నేరుగా బ్యాంక్ ఖాతలో వేయాలని పింఛన్ దారులు తీగల తిరుమల గౌడ్ ను కోరగా ఈ విషయము రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఇంచార్జ్ మంత్రి సీతక్కకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు..

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి.రామిరెడ్డి



**భద్రాచలం, జనవరి 03(అఖండ భూమి న్యూస్ ) :** భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్కు చెందిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు డివి శంకర్రావు హర్యానాలోని ఫరీదాబాద్ లో జరిగే జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన శంకర్ రావు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ ఎంపికైన క్రీడాకారుడు గతంలో కేరళలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది . ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారుని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్,జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పట్టణ ప్రముఖులు, రాజకీయనాయకులు గ్రీన్ భద్రాద్రి సభ్యులు,శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది..

## ప్రజా ప్రభుత్వంలో పేదోళ్ల సొంతింటి కల నిజం చేస్తున్నాం....



**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** పేదోళ్ల సొంతింటి కల నిజం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలు ఎన్నటికీ మరువరని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు శీతాకాల శాసనసభ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేదోళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి, ఇస్తామని ప్రగల్బాల్ పలికి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అనేక చోట్ల నేటికీ నిరుపయోగంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ఎంతో గొప్పగా ప్రకటించిన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని వాసాలమర్రి దత్తత గ్రామంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో వాసాలమర్రిలో 150 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే దాదాపు 50 శాతం ఇండ్లు పూర్తిచేసుకుని, గృహప్రవేశ కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన సభలో కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ నియోజకవర్గంలో సొంతింటి లేని పేదలు అనేక మంది ఉన్నారని అన్నారు. మరో విడతలో నియోజకవర్గానికి అధిక ఇండ్లు కేటాయించి, సొంతింటి లేని పేదలను చూసేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇప్పటికే పునాది నిర్మాణం చేసుకున్న వారికి సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు....

## అంబర్ పేట గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించిన అరుట్ల.కవిత అనిల్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 3 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా అంబరి పేట్ గ్రామ అభివృద్ధిలో భాగంగా కోనాపూర్ రోడ్డు , పనులు శనివారం సర్పంచ్ అరుట్ల కవిత అనిల్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి.సహకారంతో సెంట్రల్ ఫాండ్ నుండి సి ఆర్ ఆర్ నిధుల నుండి 125 మీటర్ల రోడ్డు 10 లక్షల విలువతో కూడిన పనిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీల.దేవేందర్, మూసాపురం.సాయికుమార్, పుల్లబోయిన. శ్రీనివాస్, టప్పా.శ్రీనివాస్ రెడ్డి, వడ్ల .భూమయ్య, వడ్ల దేవయ్య, కార్యక్రమంలో పాల్గొనీ ప్రారంభించడం జరిగింది.

## నల్గొండ నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన : పున్న కైలాస్ నేత...!

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్




**(అఖండ భూమి)జనవరి 03నల్గొండ జిల్లా...** నల్గొండ జిల్లాకు నూతనంగా నియమితులైన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన, నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత ప్రజాపరిపాలన పేరుతో తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇరువురు చర్చించినారు అంతేకాదు ప్రభుత్వ పథకాలు మరింత ముందుకు తీసుక పోవడం కోసం కలెక్టర్ గా వారు చేస్తున్న అన్ని పనులకు సహకరిస్తామని కైలాష్ నేత అన్నారు..

## అక్షర యుద్ధ నౌక.. సామాజిక విప్లవ పతాక.. సావిత్రీబాయి పూలే 195 జయంతి



**భద్రాచలం,జనవరి 03(అఖండ భూమి న్యూస్)**స్థానిక సిద్ధార్థ కాలేజీ నందు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అధ్యక్షత వహించటం నిర్వహించడం జరిగింది. ముందుగా 13వ వార్డ్ నెంబర్ తాటి ఉదయ్, అలవాల శ్రీజ జాస్మిన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించడం అనంతరం సామాజిక ఉద్యమ నాయకులు హేతువాద నేత డాక్టర్ భానుప్రసాద్ మాట్లాడుతూ....సమాజపు చీకటి పొరలను చీల్చుకుంటూ,కుల అహంకారంపై, పితృస్వామ్య కోరలపై అక్షరాన్ని ఆయుధంగా చేసి ఎక్కుపెట్టిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు.

## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సోమిరెడ్డిని సన్మానించిన బిక్షమయ్య గౌడ్....



**ఆత్మకూర్ ఎం జనవరి 3. (అఖండభూమి న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన మండలంలోని లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని శనివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ సోమిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# మూడవ సంవత్సరంలోకి గాంధీజీ ఫౌండేషన్...!

ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.కోడి శ్రీనివాసులు

నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్



**(అఖండ భూమి)జనవరి 03** చండూరు మండలం :రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 25 వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీళ్ళందరికీ రెండు సంవత్సరములు నిత్యావసర సరుకులు ఇస్తామని గతంలో చెప్పిన ప్రకారంగా రెండు సంవత్సరములు పూర్తయినది కానీ, ఈ 30 మంది నిరుపేదలు ఇంకా కొంతకాలం మాకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని డాక్టర్ కోడి శ్రీనివాసులకు కోరగా మరో ఆరు నెలలు ఈ సరుకుల పంపిణీ మీకు అందజేస్తానని తెలియ జేశారు. ఆరు నెలల తర్వాత కొత్త వారితో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బోడ సాయిరామ్, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి పాల్గొన్నారు..

## డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో ప్రసవం కోసం నడిచి, ప్రాణాలు కోల్పోయిన మహిళ....



**గడ్చిరోలి జనవరి 3. (అఖండభూమి న్యూస్):** దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఒక హృదయ విచారక ఘటన ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుంది. సరైన రహదారి మార్గం లేకపోవడంతో ఒక నిండు గర్భిణి ప్రసవం కోసం అడవి మార్గంలో కిలోమీటర్ల కొద్ది నడవాల్సి వచ్చింది. ఫలితంగా ఆమెకు తీవ్ర రక్తస్రావమై తల్లితో పాటు కడుపులోని శిశువు కూడా ప్రాణాలు కోల్పోయింది. ఆస్పత్రికి వెళ్లే మార్గం లేక ఆమె తన భర్తతో కలిసి అడవిలో దాదాపు 6 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణం చేసింది. ఈ సంఘటన ఇప్పటికే గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం లేదు అని చెప్పడానికి నిదర్శనం. పాలక ప్రభుత్వాలు ప్రకటిస్తున్న విధానాలు ప్రకటనలకు తప్ప, ఆచరణలో సాధ్యం కాలేదని అనడానికి ఈ సంఘటనే ఉదాహరణ....

## పాత గుట్టలో కొనసాగుతున్న తిరుప్పావై ఉత్సవాలు....



**యాదగిరిగుట్ట జనవరి 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం పాత గుట్టలో శనివారం నాడు తిరుప్పావై ఉత్సవాల సందర్భంగా 19వ పాశురాన్ని ఆలయ ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు భక్తులకు వినిపించారు. కుత్తు విళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్ మేల్, మెత్తెన్ర పృశయనత్తిన్ మేలేరి, కొత్తలర్ పూఙ్గళల్ నప్పిన్నై కొంగైమేల్.వైత్తుక్కిడన్ద మలర్ మార్బా ! వాయ్ తిరవాయ్. మెత్తడఙ్గణ్ణినాయ్ నీ యున్మణాలనై. ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్ కాణ్. ఎత్తనై యేలుమ్ పిరివాత్త గిల్లాయాల్. తత్తువ మన్రుత్తకవేలో రెమ్బావాయ్. తాత్పర్యం గుత్తిదీపములు చుట్టును వెలుగుచుండగా, ఏనుగు దంతములతో చేయబడిన కోళ్ళు గల మంచముపైనున్న, చల్లదనము, మెత్తదనము, తెల్లదనము, ఎత్తు, వెడల్పు కలిగిన పాన్పుపై నెక్కి, గుత్తులు గుత్తులుగా వికసించుచున్న పూలు తలలో ముడుచుకొనిన కేశపాశము గల నీళాదేవీయొక్క స్తనములపై తన శరీరమును ఆనుకొనిపరుండి విశాలమైన వక్షఃస్థలము గల శ్రీకృష్ణా! నోరు తెరిచి మాటాడుము. కాటుక పెట్టుకొనిన విశాలమైన కన్నులు గల ఓ నీళాదేవీ! నీవు నీ ప్రియుని ఎంతసేపు లేవనీయవు? ఇంతమాత్రపు ఎడబాటు కూడ ఓర్వలేకుండుట నీ స్వరూపమునకు, నీ స్వభావమునకు తగదు. కార్యక్రమం సందర్భంగా మహిళలు మంగళహారతులతో వేకువజామున పూజల్లో పాల్గొన్నారు.....

## సమాజంలోని అసమాన తలపై ప్రశ్నించే విద్య విధానాన్ని రూపొందించాలి....

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్ డిమాండ్....





**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** తమ చదువు, వ్యక్తిగత విషయాలతో పాటు మెరుగైన సమాజంకోసం ఆలోచించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్ లో పిడిఎస్యు జిల్లా 23వ మహాసభలను నిర్వహించారు. బిగి పిడికిలి గల పిడిఎస్యు జెండాను జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ ఆవిష్కరించి, మహాసభకు అధ్యక్షత వహించగా ఆలేరు బస్టాండ్ నుండి (కోలా శంకర్ ప్రాంగణం వరకు) మహాసభ వేదిక వరకు విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు విద్యార్థి అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, మౌనం పాటించారు. పూర్వ పిడిఎస్యు నాయకులు ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య మహాసభను ప్రారంభించగా ముఖ్యఅతిథిగా హాజరైన జనార్ధన్ మాట్లాడుతూ విద్య పాఠ్యాంశం అనేది విలువలతో కూడినదిగా ఉండాలని అన్నారు. మనిషిని మనిషిగా చూసేదిగా, కష్టజీవులను, కార్మిక వర్గాన్ని, పేదలను గౌరవించే విధంగా రూపొందించాలని కోరారు. విద్యార్థులు అంటే సమాజ నిర్మాతలు అని తెలిపారు. వారి చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని చెప్పారు. పాలకులు మాత్రం ఆ దిశగా విద్యార్థులను ముందుకు సాగకుండా అనేక తప్పుడు మార్గాలలో నడిచే విధంగా తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఏ ఉద్యమం, ఏ పోరాటాల చరిత్రను చూసిన విద్యార్థుల పాత్ర లేకుండా ఏదీ లేదని అన్నారు. నేటి కేంద్రంలోని బిజెపి పాలకులు ప్రశ్నించే తత్వాన్ని, స్వతంత్ర భావాలు కలిగి ఉండడాన్ని నేరంగా చూస్తున్నారని చెప్పారు. కులం, మతం మాత్రమే అన్నింటికీ శాశ్వత పరిష్కారంగా చెబుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, ధరల పెంపును నిరంతరం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర, సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పిడిఎస్యు దశాబ్దాలుగా శాస్త్రీయ దృక్పథం కలిగి విద్యార్థుల పక్షాన నిలబడి, పోరాడుతుందని వివరించారు. శాస్త్రీయ విద్యా సమాజ పురోగణం వైపున విద్యార్థులను నడిపించేందుకు అనేక నిర్బంధాలను, ఆటుపోట్లను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందని అన్నారు. జార్జి రెడ్డి ప్రగతిశీల బాబాజాలం, ఆయన నడిపిన పోరాటాలే చక్కని నిదర్శనమని తెలిపారు. గత మహాసభల నుండి నేటి వరకు జరిగిన కార్యక్రమాలను ఈ సందర్భంగా సమీక్షించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మామిడాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ ఉదయ్, కార్యవర్గ సభ్యులుగా టీ అర్చన, కళ్లెపు ప్రణయ్ కుమార్, మామిడాల కార్తీక్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని మహాసభ తీర్మానించింది. జనవరి 5 నుండి 7 వరకు వరంగల్ పట్టణంలో జరిగే పిడిఎస్యు రాష్ట్ర మహాసభలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నూతన అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక పోరాటాల రూపకల్పన చేసేందుకు, భవిష్యత్తు పోరాటాల కోసం పి డి ఎస్ యు పిలుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు, పిడిఎస్యు మాజీ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీకాంత్, నాయకులు మామిడాల బాల మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, శిఖలం కుమారస్వామి, వెంకటేష్, ఇక్కిరి బీరయ్య, మామిడాల భానుచందర్, వడ్లకొండ రాజు, కళ్ళెపు నిశాంత్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## పెద్ద మల్లారెడ్డి లో వాసవి వైస్ గవర్నర్ కు సన్మానం ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 3 (అఖండ భూమి న్యూస్);** వాసవి క్లబ్ పెద్ద మల్లా రెడ్డి వాసవి క్లబ్ బీబీపేటకు చెందిన వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్ , తాజా మాజీ అధ్యక్ష కోశాధికారులు మురికి శ్రీనివాస్, జుర్రిగల శ్రీనివాస్, తడుపునూరి నాగభూషణం రెడ్డి ,శెట్టి నాగభూషణంకు మర్యాదపూర్వకంగా శనివారం సన్మానం చేశారు.ఈ సందర్భంగా పెద్ద మల్లారెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ మాట్లాడుతూ క్లబ్బు పటిష్టతకు , సేవా కార్యక్రమాలకు అందరం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాశెట్టి శ్రీనివాస్ కోశాధికారి రెడిశెట్టి శ్రీనివాస్, సభ్యులు బాలాజీ, ఆంజనేయులు, వెంకట్ రాజు, కాశీనాథం,లింగం, బాలచంద్ర0 తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించిన వార్డు సభ్యులు శేఖర్....



**యాదగిరిగుట్ట జనవరి 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎదురవుతున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. గ్రామంలోని విద్యార్థులకు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిఖ శ్రీనివాస్, బిజెపి నాయకులు గోపగాని ప్రసాద్, కృష్ణ, రాజు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు...

## ఉన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు....




**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక మార్పును కోరుతూ తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే భార్యగా సావిత్రిబాయి పూలే మహిళలకు చదువు పట్ల అవగాహన కలిగించిందని గుర్తు చేశారు. ఆ దిశగా మహిళల్లో చైతన్య నింపి, ఇప్పటికీ మనలో స్ఫూర్తిని కలిగిస్తున్న మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయాల అమలు కోసం నేటి విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లో సుజారాణి, స్వర్ణలత, జ్ఞాన ప్రసూన, రాధిక, రోహిణి, శోభ, జోత్స్న లు సన్మానం అందుకున్నారు. ఉపాధ్యాయులు పరమేశ్వర రావు, సైదులు, శంకరయ్య, దూదల వెంకటేష్, శ్రీధర్, మల్లేశం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## లక్ష్మీనారాయణ ప్రమర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి....



**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ సతీమణి కలమ్మ ఇటీవల అకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ శనివారం నాడు సిపిఎం నాయకులతో కలిసి లక్ష్మీనారాయణ నివాసానికి వెళ్లి పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలమ్మ నిరంతరం పేదల పక్షపాతిగా నిలిచి, సిపిఎం పార్టీకి అండదండ అందించే వారిని గుర్తు చేశారు. కలమ్మ భర్తను ప్రజా ఉద్యమాలలో ముందుకు సాగడం కోసం నిరంతరం సహకారం అందించేవారని అన్నారు. ఆమె అకాల మరణం ఆమె కుటుంబంతోపాటు సిపిఎం పార్టీకి తీరని లోటు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, సిఐటియు జిల్లా నాయకులు రమేష్, సిపిఎం నాయకులు నల్లమాస తులసయ్య, సుధాకర్ రెడ్డి, గ్యార భాస్కర్, పిక్క గణేష్, కలమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## రోడ్డు సేఫ్టీ-ట్రాఫిక్ సిగ్నల్ పై విద్యార్థులకు అవగాహన ర్యాలీ

### -జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 03 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్. జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని లిల్లీపుట్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీస్, స్థానిక పోలీస్ శాఖ వారు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు లిల్లీపుట్ స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులు భారీ ర్యాలీల నిర్వహించి వాహనదారులకు వాహనం నడిపిస్తూ సెల్ఫోన్ మాట్లాడవద్దని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, కారు డ్రైవ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పకుండా ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని విద్యార్థులు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఇద్దరికీ మించి ఉండవద్దని, కారు డ్రైవ్ చేసేటప్పుడు సీటు బెల్టు ధరించాలి అన్నారు, యువత మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఎందరో అభాగ్యులు ప్రాణాలు కోల్పోతున్నారని, కన్నవారికి పుత్ర శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు, నేటి యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని, విద్యార్థులకు ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యనారాయణ గౌడ్, ట్రాఫిక్ సిఐ రఘుపతి, రోడ్డు రవాణా శాఖ అధికారి రాహుల్, ప్రిన్సిపాల్ దాసు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీ బాయ్ పూలే 195 జయంతి వేడుకలు...!



**(అఖండ భూమి)జనవరి 03చండూరు మండలం :** చదువుల తల్లి సావిత్రీ బాయ్ పూలే 195 జయంతి వేడుకలు చండూరు మండలంలోని కొండాపురం గ్రామంలో సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యకు మార్గదర్శకురాలిగా, సమానత్వం – స్వేచ్ఛల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే. విద్యనే ఆయుధంగా చేసుకొని అణగారిన వర్గాలకు వెలుగునింపిన ఆమె సేవలు సదా స్మరణీయం.ఆమె చూపిన మార్గంలో నడుచుకుంటూ,విద్యతో సమాజాన్ని మార్చుకుందాం అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీశైలం, యిరిగి ప్రసాద్, రాధిక,అరుణ,శివ, శంకర్,ఉదయ్, తరుణ్, గ్రామ పెద్దలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు..

## ట్రాక్టర్ కల్టివేటర్ లో పడి వ్యక్తి మృతి...



**వలిగొండ జనవరి 3. ప్రతినిధి కల్లెం బాలకృష్ణ ( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని సదర్శపూరం గ్రామంలో శనివారం రోజున ఒక విషాదకర ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తుంగపాటి యాకరాజు వయస్సు (38) పొలంలో ట్రాక్టర్ దున్నతుండగా, ఆది దిగబడింది. దాన్ని బయటకు తీసే ప్రయత్నంలో ట్రాక్టర్ అదుపు తప్పి వెనక్కి తిరగబడడంతో, కల్టివేటర్ మధ్యలో ఇరుక్కొని యాకరాజు అక్కడికక్కడే మృతి చెందారు ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే

### ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అర్జున జ్యోతి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 3 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన భారతి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ మహాసభల సందర్భంగా సావిత్రిబాయి జీవితం ఆమె ఆశయ సాధన, మహిళల హక్కులు అనే అంశంపై సెమినార్ శనివారం నిర్వహించారు.ఙీ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . మూడు వేల ఏండ్లుగా మనుస్మృతి వంటి మానసిక విషచట్టాల కారణంగా మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా అణిచివేతకు గురయ్యారని, అలాంటి చీకటి సమాజంలో సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలు, కష్టాలు భరిస్తూ నాగరిక సమాజ నిర్మాణానికి పునాదులు వేసిందని అన్నారు. మనుషులందరూ సమానులేనని చాటేందుకు తన జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి, శూద్రులు, మహిళలు, నిమ్న జాతి ప్రజలకు విద్య అనే శక్తివంతమైన ఆయుధాన్ని అందించిందని తెలిపారు. నాటి అంధకార సమాజానికి వెలుగు దివిటీగా నిలిచిన వీరవనిత, సామాజిక విప్లవ మాతృమూర్తి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే చేసిన మహోన్నత కృషిని మరుగున పడేసేందుకు ప్రయత్నిస్తున్న మనువాదపు కుతంత్రాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వేల ఏండ్లుగా మహిళలు చదువుకోకూడదు, వినకూడదని విధించిన కఠిన నిబంధనల వల్ల సమాజంలోని 90 శాతం మంది నిరక్షరాస్యులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను నిజంగా అమలు చేయాలంటే పాలకులు అందరికీ సమాన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆమె కలలుగన్న సామాజిక విప్లవాత్మక మార్పులు నేటికీ నెరవేరలేదని తెలిపారు. సావిత్రిబాయి చూపిన మార్గం నేటి సామాజిక వాదులకు ఒక గొప్ప సవాలుగా మిగిలిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ మాజీ కౌన్సిలర్ కందూరి రేణుక, ఐద్వా భవ్య, శ్యామల ,సుజాత ,సావిత్రి, సరోజన, అలేఖ్య, హైమది బేగం ,కళావతి, ఎల్లవ్వ, మమత ,లావణ్య, నీరజ, సుజాత ,ఇందిరా ,రమణ, దీవెన, శివ రాజవ్వ ,జ్యోతి, నరసవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు

### సావిత్రిబాయి పులే జయంతి సందర్భంగా పదవుల నియామకాలు

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్



**సూర్యాపేట, జనవరి 03,(అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వివిధ పార్టీల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరారు. మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమక్షంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టే జానయ్య యాదవ్, పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ పదవుల నియామక కార్యక్రమం నిర్వహించారు.వట్టే జానయ్య యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్ కొత్త నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే నీరజ గౌడ్ మాట్లాడుతూ మహిళల్లో రాజకీయ, సామాజిక చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ముందుకు వచ్చి పార్టీలో చేరాలని కోరారు.

**పదవుల నియామకాలు:**

సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్
జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత
సూర్యాపేట పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ సేవ్యానాయక్

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, ఆత్మకూరు (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, యువజన విభాగం అధ్యక్షుడు కోల కరుణాకర్ ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్, బొమ్మగాని సైదులు, పగిళ్ల శరత్, లింగాల సైదులు, సేవ్యానాయక్, కొన్నె మంజుల, నారాయణదాసు కవిత, కడియం వంశీ, మహేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సావిత్రిబాయి పులే జయంతి సందర్భంగా విద్య, సమానత్వం, సామాజిక చైతన్యం కోసం మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

# సంక్రాంతి పండుగ వేళ ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట కలెక్టరేట్, జనవరి 03,(అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ దృష్ట్యా ప్రయాణాలు సాఫీగా సాగేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫి రెన్స్ హాల్లో సంక్రాంతి పండగ సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, ప్రయాణాలు సాఫీగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లపై జిల్లా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ,జాతీయ రహదారి అధికారులతో జిల్లా ఎస్పీ కే నరసింహతో కలిసి ఆయన వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు హైదరాబాదు నుండి స్వగృహాలకు వెళ్లేందుకు అధిక మొత్తం లో వాహనాలను ఉపయోగిస్తారు కాబట్టి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల నుండి నల్లబండగూడెం వరకు యూ టర్న్ లను తాత్కాలికంగా మూసివేసి ప్రత్యామ్నాయ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు.సూర్యాపేట పట్టణంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్, అంజనీపురి కాలనీ, ఈనాడు కార్యాలయం, కోదాడ వై జంక్షన్, రామాపురం క్రాస్ రోడ్ ల వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ల వద్ద ట్రాఫిక్ ఆగకుండా ప్రత్యామ్నాయం రోడ్డు రెండు వాహనాలు సాఫీగా వెళ్లేలా వెడల్పు చేయాలని, ఖమ్మం కి వెళ్లే దగ్గర యూటర్న్ కాకుండా చక్కగా వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారీ అధికారులను ఆదేశించారు. టేకుమట్ల, గుంపుల,తిరుమలగిరి, మునగాల, ఆకుపాముల,కోమరబండ క్రాస్ రోడ్,రామాపురం క్రాస్ రోడ్ యూ టర్న్ లలో ఎలాంటి సంఘటనలు జరగకుండా బ్లింకింగ్ లైటింగ్,రేడియం స్టిక్కర్, సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని టేకుమట్ల నుండి రామాపురం క్రాస్ రోడ్ వద్దకు 24/7 అందుబాటులో ఉండేలా పెట్రోలింగ్ వెహికల్,అంబులెన్స్, ట్రోయింగ్ వెహికల్, క్రేన్, మెకానిక్ లు అందుబాటులో ఉంచుకోవాలని, భారీ వాహనాలు ట్రాఫిక్ ఉండే సమయంలో రహదారులపై వెళ్లకుండా ఉండేందుకు హోల్డింగ్ ఏరియాను గుర్తించాలని జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. పండగ రద్దీ సమయంలో పరిశ్రమలకు చెందిన భారీ ఓహనాలు రోడ్డుపైకి వెళ్లకుండా ప్రత్యామ్నాయ రోడ్లను చూసుకోనేలా పరిశ్రమ యజమానులకు సూచించాలని ఆదేశించారు.

హోటల్స్, డాభాల వద్ద రోడ్లపై వాహనాలు నిల్వనీయకుండా హోటల్స్ డాభా యజమానులకు తెలియజేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పండగ ముందు నాలుగు రోజులు తర్వాత నాలుగు రోజులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు రాయిని గూడెం వద్ద యూటర్న్ మూసివేయడంతో ఖమ్మం నుండి హైదరాబాదు వెళ్లే వాహనాలు చివ్వేంల నుండి గాని,ఐలాపురం నుండి గాని సూర్యాపేట పట్టణంలోకి వచ్చి హైదరాబాద్ వెళ్లాలని, అలాగే జనగాం, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాలు కుడకుడ రోడ్డు నుండి ఐలాపురం మీదుగా బాలెంల వద్ద జనగాం రోడ్డులోకి ప్రవేశించాలని సూచించారు. సోమవారం సాయంత్రం లోపు జాతీయ రహదారులపై అన్ని భద్రతా నియమాలు పాటిస్తూ సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్, లింకింగ్ లైట్స్, లైటింగ్, ప్రత్యామ్నాయ రోడ్లు, రోడ్లకు మరమ్మత్తులు లాంటివి ఏర్పాట్లు చేయాలని మంగళవారం రోజు మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారులు పర్యవేక్షించి ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. సూర్యాపేట జనరల్ ఆస్పత్రి, కోదాడ 100 పడకల ఆసుపత్రి నందు 24 గంటల పాటు వైద్యులు అందుబాటులో ఉండేలా ట్రామా కేర్ సెంటర్ నందు సేవలు అందించాలని, మునగాలలో కుండా వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ ఉంటునందున పశువులను రోడ్లపైకి రాకుండా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ప్రయాణికుల కొరకు రెవెన్యూ,పోలీస్,జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి,రవాణా శాఖ అధికారులతో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా ప్రయాణికులకు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రయాణం చేసేలా చూడొచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిలపై ట్రాఫిక్ అధికంగా ఉంటుంది కాబట్టి గుంటూరు వెళ్లే వాహనాలు నార్కెట్ పల్లి నుండి నల్గొండ, మిర్యాలగూడ మీదుగా వెళ్లాలని, రాజమండ్రి కి వెళ్లే వాహనాలు నకిరికల్లు, అర్వపల్లి మీదుగా ఖమ్మం రహదారిలోకి అలాగే రాయనిగూడెం వద్ద ఖమ్మం బైపాస్ లోకి వెళ్లాలని సూచించారు.

ముఖ్యమైన జంక్షన్ ల వద్ద 24 గంటల పాటు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందని, ఖమ్మం బైపాస్ రోడ్డు వెళ్లే దగ్గర విజయవాడ వాహనాలు యూ టర్న్ కాకుండా తాత్కాలికంగా చక్కగా రహదారి ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కంట్రోల్ చేయడం జరుగుతుందని జాతీయ రహదారులపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్డీఓ వేణు మాధవ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఆర్ అండ్ బి ఈ ఈ సీతారామయ్య, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, జాతీయ రహదారి అధికారి శ్రవణ్, అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

# శృతిమించుతున్న విద్వేశం....




**ఆలేరు జనవరి 3.(అఖండభూమి న్యూస్):** సరిహద్దులలో ఉండి దేశాన్ని కాపాడుకునే ఓ సైనికుడు డి కొడుకును కాపాడుకోలేని పరిస్థితి మనదేశంలో కొనసాగుతోంది. దేశం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టే సైనికుడిగా తండ్రి పనిచేస్తూ, తన కొడుకును కూడా సురక్షితంగా రక్షించుకోవాలని స్థితిలో మన దేశం చేరుతుంది. అది దేశానికే అతి పెద్ద అవమానంగా మనం భావించాలి. సైనికుడు పేరు అంజల్ చెక్మా దేశ సైనికులుగా విధులు నిర్వహిస్తున్నారు. బిఎస్ఎఫ్ జవాన్ కొడుకు నార్త్ ఈస్ట్ నుండి డెహ్రాడూన్ కు ఎంబీఏ చదవడానికి వచ్చిన ఒక సాధారణ భారతీయ యువకుడు. ఈ దేశంలోనే, ఈ దేశం గడ్డ మీదే, ఈ దేశపు మనుషుల చేతిలోనే నువ్వు భారతీయుడు కాదు, నువ్వు విదేషుడివి అని అవమానించబడి, కత్తులతో పొడిచి దారుణంగా చంపారు. వాళ్లు చైనా, చైనా అని అరుస్తూ కత్తులతో దాడి చేస్తుండగా, దాడికి గురవుతున్న వ్యక్తి మాత్రం చివరి శ్వాస వరకు నేను భారతీయుడిని, నేను భారతీయుడిని అని చెప్పుకుంటూ నే తుది శ్వాస విడిచారు. ఇద్దరిలో ఎవరి చేతుల్లో నిజమైన దేశభక్తి ఉందో మనం ఆలోచించాలి. కత్తులు మొద్దు బారిన ఆయుధాలతో క్రూరంగా దాడి చేసి, 17 రోజులు ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య పోరాడిన తర్వాత అంజల్ ప్రాణాలు విడిచారు. ఇంకా బాధాకరమైన విషయం మొదట పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. చక్మా స్టూడెంట్స్ యూనియన్ సీనియర్ అధికారుల ఒత్తిడి తర్వాతే రెండు, మూడు రోజుల కు కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు అరెస్టు అయినవారు అవినాష్ నెగి, సూరజ్ ఖవాస్, సుమిట్ కుమార్, శౌర్య రాజపుత్, ఆయుష్ బడోని, ప్రధాన నిందితుడు యాగ్యరాజు అవస్తి నేటికీ పరార్ లోనే ఉన్నారు. కొన్ని రోజుల క్రితమే కేరళలో చతిస్గడ్ నుండి కూలి కోసం పనికి వచ్చిన రామ్ నారాయణ ను కూడా నువ్వు బంగ్లాదేశ్ వాడివి అని అవమా నిస్తుండగా నేను భారతీయు డిని అని వేడుకున్న వినకుండా కొట్టి చంపారు. నేను భారతీ యుడినే అది ఇద్దరి చివరి మాట. దేశ సరిహద్దులలో కాపలా కాసే సైనికుడి కొడుకును, పొట్టకూటి కోసం వలస వెళ్లిన ఒక సాధారణ కూలీని మనదేశం లోనే ఉన్న ద్వేషం, జాతి వివక్ష, నిరక్ష వ్యవస్థలే చంపాయి. అది దేశభక్తి కాదు, ఇది పిచ్చి ద్వేషం. ఇది మన సమాజం చేసిన నేరం. ఇలా జరగడానికి కారణం ఎవరు అనేది మనం ఆలోచించాలి. గత 11 ఏళ్లుగా రాజకీయ నాయకులు వదిలే విద్వేషకు మాటలను సామాజిక మాధ్యమాలలో రోజు వ్యాప్తి అవుతున్న అబద్ధపు ప్రచారాలు, ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకునే శక్తిని ప్రజల నుంచి వారు దోచేశారు. రాజకీయ నాయకులు మన మెదలలో నింపిన ద్వేషకు విషమే ఈరోజు మన చేతులనే హంతకులుగా మారుస్తుంది. అంజల్ చెక్మా పేరు ఒక వార్తలా మాయమైపోకూడదు, మన సమాజం మారాల్సిన అవసరానికి అది ఒక గుర్తుగా నిలిచిపోవాలి. మనం ఇప్పుడు మౌనంగా ఉంటే, రేపు మరింత సాధారణం అవుతుంది. అప్పుడప్పుడు కాదు, ఇప్పుడే మనం మారాలి. అది ఒక్క అంజల్ కతే కాదు, ఇది ఒక్క రామ్ నారాయణ కథ కూడా కాదు, ఇది మన దేశంలో నెమ్మదిగా మనుషలను మింగేస్తున్న భయంకరమైన ద్వేష హత్య సంస్కృతి కథ. ఈరోజు వాళ్లు అంజెల్ ని, రామ్ నారాయణ ను పెంచుకున్నారు. రేపు కారం లేకుండానే మనలో ఎవరినైనా నువ్వు ఇక్కడి వాడివి కాదని ఫీల్ చేస్తారు. అప్పుడు నీ పేరు పనికిరాదు, నీ ఆధార్ కార్డు పనికిరాదు, నీ జంట కూడా నీ ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వలేదు. అప్పుడు నీ గుర్తింపు నీ చర్మం రంగు, నీ ముఖ ఆకృతి, నీ మాతృభాష ఆధారంగా తేల్చబడుతుంది. ఇది దేశభక్తి కాదు, ఇది మన మానవత్వం మీద చేసిన దాడిగా మనం చూడాలి. అప్పుడు మిగిలేది ఒక్కటే మన మౌనం, మన మౌనమే వాళ్ల చేతుల్లోకి ఆయుధంగా మారుతుంది. ఇది ఆగాలి, ఇప్పుడే ఆగాలి, నువ్వు మౌనంగా ఉంటే ఈ హత్యలకు నీవు కూడా భాగస్వామివే. జస్టిస్ ఫర్ అంజెల్ చెక్మా (చెక్మాకు న్యాయం జరగాలి). జస్టిస్ ఫర్ రామ్ నారాయణ (రామ్ నారాయన్ కు న్యాయం జరగాలి). జాతి విద్వేషం ఆగాలి. అందుకోసం మనమందరం చైతన్యవంతమై, విశాల భారత దేశ హక్కులను కాపాడే భాగస్వామ్యులం అవుదాం....



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ....

**ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మైలారిగూడెం గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొండల్ రెడ్డి శనివారం నాడు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని క్యామ మల్లేశం చాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రిపోన్నాల లక్ష్మయ్యను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం,చింతలూరులో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, జనవరి 3(అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు రైతన్నల ఆస్తులకు పరిరక్షణగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆలమూరు మండలం చింతలూరులో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామసభలు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల యాజమాన్య హక్కులను కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. ఆ దుర్మార్గపు చట్టాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసిందన్నారు. పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు జగన్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా వ్యవహరించిందని అన్నారు. జగన్ తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకల పాసు పుస్తకాలు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నామన్నారు.ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లొకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. వైసీపీ పాలనలో తలెత్తిన రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ నియమాలు వివరించిన ఎస్సై రాజారెడ్డి

### ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.




**ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం ( అఖండ)భూమి న్యూస్):** 3-1-2026. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై రాజారెడ్డి అన్నారు. శనివారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో కుక్కునూరు పోలీసు స్టేషన్లో ఆటో డ్రైవర్ల సమస్యలను కుక్కునూరు ఎస్సై రాజారెడ్డికి ఆటో యూనియన్ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, వాహన బీమా, పర్మిట్ వంటి పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ మరియు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని, చట్టాలను గౌరవిస్తూ వృత్తి నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసమే పనిచేస్తుందని, డ్రైవర్లు పోలీస్ శాఖతో సహకరించాలని కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఆటో డ్రైవర్లకు పికపింగ్,డ్రాపింగ్ స్థలం లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, రవాణా కార్మికుల మధ్య సమన్వయం ఎల్లప్పుడూ ఉండాలని, రోజు వారు ఏదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సాయికిరణ్ కోరారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ అధ్యక్షులు పోచారపు వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఘంటసాల రమేష్,ఉపాధ్యక్షులు దార కృష్ణ, ఆటో డ్రైవర్లు శనగ రాము,వేల్పుల దుర్గయ్య,మంగరాజు,వినోద్,ఆదినారాయణ,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్యకు కృషి .. మహిళా శక్తికి మార్గదర్శి సావిత్రి బాయి పూలే: డి బి హెచ్ పి యస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టిముక్కల సుజాత



**త్రిపురాంతకం జనవరి 03 అఖండ భూమి :** మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని సావిత్రిబాయి పూలే అర్పించారని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టిముక్కల సుజాత అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా త్రిపురాంతకం లో గల దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి కార్యాలయంలో సావిత్రీ బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల సుజాత మాట్లాడుతూ పూలే దంపతుల సేవలు, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారన్నారు. అత్యంత గౌరవనీయమైన మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన సావిత్రీబాయి విద్య ద్వారా స్త్రీలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారన్నారు. అసభ్య పదజాలంతో అవమానించడం, రాళ్లు విసరడం, బురద చల్లడం... ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టినా ఆమె తొణక బెణక సంచీలో మరో చీర పెట్టుకుని బడికి వెళ్లి చీరను మార్చుకుని పాఠాలు చెప్పేవారని గుర్తు చేసారు. ఆరుగురు బాలికలతో మొదలై మూడేళ్లు తిరిగేసరికల్లా మూడు పాఠశాలలు, 150 మంది విద్యార్థినులకు ఆమె ప్రయత్నం విస్తరించిందన్నారు. 175 ఏళ్ల క్రితం సమాజానికి ఎదురు నిలిచి వాళ్లు వేసిన పునాది మీదే నేటి మన స్త్రీవిద్య, మహిళాభ్యుదయం వేళ్లూనుకు న్నాయన్నారు. దేశంలో బాలికల కోసం తొలి పాఠశాలను పెట్టిన సావిత్రీబాయి సేవలకు గుర్తింపుగా ఆమె జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో తప్పెట్ల యోగి బాబు, కోటా ప్రసాదు, గొట్టిముక్కల జయ కాంతారావు, బొందలపాటి కాంతమ్మ, గొట్టిముక్కల యోహాన్, జీలగ సుధాకర్, వడ్డేముక్కల అఖిల్, కోంద్రు అరవింద్, నీలం మరియబాబు తదితరులు పాల్గొన్నారు

## ప్రాతకోట గ్రామంలో శాంతి భద్రతల కోసం వ్యక్తి అరెస్ట్.... ముచ్చుమర్రి..ఎస్సై

**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమిని న్యూస్) :** ముచ్చుమర్రి ఎస్ఐ మాట్లాడుతూ పగిడ్యాల మండలంలోని ప్రాతకోట గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈరోజు రౌడీషీటర్ రమేష్ నాయుడును మరియు బెల్ షాప్ నిర్వాహకులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ పగిడ్యాల వారి దగ్గర బైండ్ ఓవర్ చేయడం



జరిగింది. అని ఆయన అన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**ఏలూరు జిల్లా కుకునూరు మండలం పెదరాయుడు గూడెం.( అఖండ భూమి న్యూస్ ).3 జనవరి-2026 :** రావిగూడెం ఎమ్ పి యు పి ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారిని మాట్లాడుతూ స్త్రీ లకు అన్ని రంగాలలో సమాన హక్కులు, అవకాశాల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. మనువాదులు మత విశ్వాసాలు రుద్దుతూ,నిరక్షరాస్యత,మూఢనమ్మకాలు అజ్ఞానం పట్టి పీడిస్తున్న ఆనాటి కాలంలోనే బ్రాహ్మణ ఆధిపత్య సమాజానికి వ్యతిరేకంగా,సాంప్రదాయ వాదుల నిర్బంధాలు, నిరంకుశ దాడులను ఎదిరించి స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని ధారపోశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు స్థాపించి,ఎంతో మంది మహిళలకు ఆసరాగా నిలిచారని, ప్లేగు వ్యాధితో అల్లాడుతున్న ప్రజలను తన సొంత బిడ్డలుగా ఆదరించి మిషనరీలు స్థాపించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.నేటి కాలంలో వారి స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భావించే విధానాలకు స్వస్తి పలకాలని అన్నారు.సమాజం ఆధునికత చెందిన నేటి కాలంలో కూడా ఇప్పటికీ మహిళలపై సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ ఆగడం లేదన్నారు.సమాజంలో లింగ వివక్షత ఇంకా తొలగిపోలేదని,అట్టడుగు కులాలకు చెందిన స్త్రీలు సమాజంలో గౌరవప్రదమైన హోదాకు నోచుకోవడం లేదని, దశాబ్దాల నుండి ప్రభుత్వాలు వేట్టి చాకిరీ చేయించుకుంటున్న గాని వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని విమర్శించారు.రాజకీయ రంగంలో పురుషుల పరోక్ష పెత్తనం పెరిగి రిజర్వేషన్ల అర్థమే మారిపోయిందని అన్నారు. నాడు విద్య ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని సావిత్రి బాయి పూలే ఆశిస్తే, నేటి ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరించి విద్యకు ప్రజలను దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నాడు మనువాదులు ఎన్ని ఆటంకాలు సృష్టించిన సావిత్రిబాయి పూలే సమరశీల పోరాటంతో స్త్రీజాతి




అభివృద్ధి కోసం ఏ విధంగా పోరాడిందో నేడు అదే స్ఫూర్తితో ఉపాధ్యాయ రంగం కత్తిమీద సాములాం టిదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రావిగూడెం గతంలో పనిచేసిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ ఈ ఓ ధనలక్ష్మి, గిరిబాగవాన్ దాస్, హెచ్ ఎమ్ దారయ్య అక్కమ్మ పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రీ సర్వేలో భూ హక్కులకు భరోసా



**జి.మాడుగుల: జనవరి 03, అఖండ భూమి :** రీ సర్వే కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాలమామిడి పంచాయితీ, కుంతలం గ్రామంలో 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంతో పాటు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని జి.మాడుగుల తహసీల్దార్ గిడ్డి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రీ%-%సర్వే డిప్యూటీ తహసీల్దార్ గడుతూరి ఈశ్వర్రావు, మండల సర్వేయర్ మోహన్‌రావు, స్థానిక వీఆర్‌ఓ తరుణ్‌కుమార్, విలేజ్ సర్వేయర్ లవ రాజుతో పాటు మండలంలోని సర్వేయర్లు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్లూరి జిల్లా టీడీపీ ఇన్‌చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ, రీ%-%సర్వే ద్వారా రైతులకు భూమిపై స్పష్టమైన హక్కులు లభిస్తున్నాయని అన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామాల్లో కొనసాగుతున్న భూ వివాదాలు, సరిహద్దుల సమస్యలకు ఈ రీ%-%సర్వే శాశ్వత పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన ఖచ్చితమైన వివరాలు పాసుపుస్తకాల రూపంలో అందడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. రీ%-%సర్వే ద్వారా భూముల కొలతలు సరిచేసి, భూ రికార్డులను పారదర్శకంగా రూపొందించడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకు రుణాలు పొందడంలో రైతులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ఆమె వివరించారు. రైతులు అధికారులు కోరిన విధంగా పూర్తి సహకారం అందించాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే రీ%-%సర్వే దశలోనే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురబంగి రామకృష్ణ, జి.మాడుగుల మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు.

## ఆదర్శ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే

### యంఇఓలు ఆంజనేయులు,మల్లు నాయక్



**యర్రగొండపాలెం అఖండ భూమి:** మండల విద్యాధికారి కార్యాలయంలోయంఇఓ పి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గిరిజన మహిళలు ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.అధ్యక్షులు పి ఆంజనేయులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి , స్త్రీ విద్యా వ్యాప్తికి జీవితం అంకితం చేసిన తొలి ఉపాధ్యాయులు అన్నారు.తన భర్త జ్యోతీబాపూలే తో కలసి సంఘసంస్కరణతో పాటు 1848 లో తొలి బాలికల పాఠశాలనేర్పాటు చేసి ,బాలికల అభ్యున్నతికి కృషిచేశారన్నారు.విద్యార్థులైన మీరు కూడా సావిత్రీ బాయి పూలే ఆశయ సాధనకు కృషిచేయటంతోపాటు మీరు కూడా మీ గ్రామాల్లో మొదటి వ్యక్తులుగా అంటే మీ గ్రామంలో తొలి ఐఏఎస్ డాక్టర్ ,తొలి లాయర్ , తొలి యింజనీర్ ,తొలి ఉపాధ్యాయులు, ఇలా కీర్తికెక్కాలన్నారు. మల్లూనాయక్ మాట్లాడుతూ చదువే అన్నిటికి మూలాధారమనీ చదువుతో అసమానతలు రూపుమాపవచ్చునని సావిత్రి బాయి పూలే నిరూపించారనీ వాటిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.జిహెచ్ యస్ యర్రగొండపాలెం హెచ్ యం ఖాశిం మాట్లాడుతూ నేడు అన్నిరంగాల్లో బాలికలు , మహిళలు ముందుంటున్నారనీ ఇదంతా సావిత్రీ బాయి పూలే చలువేనన్నారు. ఆమె ఆశయసాధనకు కృషిచేయాలన్నారు.అంతకు ముందు ఎంఈఓ లు సార్డ్స్ సంస్థ ప్రతినిధి మహాలక్ష్మి తో కలసి సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలనం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మండలంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులు సుబ్బాయమ్మ స్కూల్ ,రజనీ స్కౌట్స్ %ఐ% గైడ్స్ టీచర్ వై పాలెం, రజియా %ఎఖ% నగర్ లను వారి పనితీరు , పాఠశాలకు హాజరు , విద్యార్థులకు మార్గదర్శకత్వం చక్కటి బోధన, క్రమశిక్షణ మొదలైన అంశాల ఆధారంగా ఎంపిక చేసి పూలదండ , శాలువాలతో సన్మానించి మెమొంటో అందజేశారు.యంపీయూపి వాదంపల్లె లో జరిగిన కార్యక్రమంలోఆంజనేయులు ప్రధానోపాధ్యాయులు పి.ప్రసాద్ రావు , సి ఆర్ యంటీ మూర్తి తో కలసి మహిళాఉపాధ్యాయులు భువనేశ్వరి ,కవిత, వాణి, రజనిలను పూలదండా శాలువాలతో సత్కరించి అందరికీ ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.అంతకుముందు ఆంజనేయులు మురారి పల్లి సందర్శించి మండలంలో తక్కువ(3) సెలవులు వాడుకొని ఎక్కువ సమయం విద్యార్థులకు బోధించిన పోలమ్మ SA PS ని శ్రీనివాస్ తో కలిసి సత్కరించారు.మండలంలోని జడ్ పి హెచ్ యస్ వీరభద్రాపురం , మురారిపల్లి ,జిఇహెచ్ యస్ యర్రగొండపాలెం లతోపాటు మండలంలోని అన్నిపాఠశాలలవారు మహిళాఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను సన్మానించి గౌరవించటం అభినందనీయమన్నారు.

## సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను కొనసాగిద్దాం, సావిత్రి బాయి పూలే జయతిని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలి ....

### చింతకుంట కురుమూర్తి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నంద్యాల జిల్లా .

**నందికొట్కూరు జనవరి 03 (అఖండభూమి న్యూస్) :** సావిత్రి బాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు నందికొట్కూరు పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతినీ ఘనంగానిర్వహించారుఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ పాలూరి శ్రీనివాసులుగారు జిల్లా అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి గారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించిన దార్శిక ప్రధాతఅని . ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని అని కొనియాడారు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు టీచర్ ఖాజా హుస్సేన్ గారు , శ్రీనివాసులు గారు, గారు,గూడు సాహెబ్



గారు, ఆర్.ఎం.పి శ్రీనివాస్ గారు, వెంకటేష్ గారు, కృష్ణయ్య, రాము ,కృష్ణ,నాగరాజు,హుస్సేన్,శ్రీకాంత్,కృష్ణమూర్తి,బాలరాజు,సతీష్ , శ్రీనివాసులు గారు,బలరాముడు తదితరులు పాల్గొన్నారు

## రహదారి నిర్మాణానికి సహకరించిన జేఈఈ సమిరెడ్డి మాణిక్యం ను సన్మానించిన గ్రామస్తులు



**జి.మాడుగుల: జనవరి 03, అఖండ భూమి :** పల్లె పండగ సందర్భంగా చీమలపాడు గ్రామంలో బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామానికి శాశ్వత రహదారి సౌకర్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ జేఈ సమిరెడ్డి మాణిక్యంను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి, చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి ఎదుర్కొన్న రవాణా ఇబ్బందులు ఈ బీటీ రోడ్డు పనులతో తొలగిపోతాయని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో గ్రామానికి రాకపోకలు కష్టంగా ఉండేవని, ఇప్పుడు పక్కా రహదారి నిర్మాణంతో ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన జేఈ సమిరెడ్డి మాణిక్యం సేవలు ప్రశంసనీయమని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ గ్రామానికి రహదారి మంజూరు చేయడంలో ఆయన చొరవ ఫలితమే ఈ పనుల ప్రారంభమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని ఆయనను సన్మానించారు.

## తోట దొరబాబు ను మర్యాదపూర్వక కలిసిన పూర్ణచంద్రరావు

### కొయ్యూరు అల్లూరు జిల్లా



**జనవరి 3 అఖండ భూమి :** తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబును చింతపల్లి మండలం దేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దొరబాబును పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాబోయే స్థానిక ఎన్నికల కోసం ఇరువురు ఇష్టా గోష్టిగా చర్చించుకున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు అన్నిచోట్ల గెలిచే విధంగా ఇప్పటి నుండే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో రత్నంపేట మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు కొయ్యూరు మండలం కీర్తి కుమార్ నల్గొండ యూనిటీ ఇన్చార్జ్ లోతా సింహాచలం పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్వీ ప్రసాద్ ఉచిత నేత్ర వైద్య సేవలు అభినందనీయం

ఎంఆర్కే మూర్తి






**చెరుకుపల్లి,జనవరి 3 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ : సిహెచ్ రాంబాబు : అఖండ భూమి న్యూస్)** : ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఉచితంగా వైద్య సేవలను అందించడం ఎంతో అభినందనీయమని చెరుకుపల్లి – అమర్తలూరు మండలాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. స్థానిక ఆశా వర్కర్ హసీనా, కాలనీవాసి ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సామాజిక నేత్ర పరీక్ష వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్కే మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలోని పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ప్రజలు కూడా ఇటువంటి ఉచిత వైద్య అవకాశాలను సద్వినియోగం చేసుకొని కంటి వైద్య సేవలను పొందాలని సూచించారు. శిబిరంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 14 మంది కంటి ఆపరేషన్లకు అర్హులైన వారిగా గుర్తించినట్లు టెక్నీషియన్ ఉల్లంగుంట మాధవి తెలిపారు. వీరికి ఈనెల 5వ తేదీన గూడవల్లి లోని ఎల్వి ప్రసాద్ వైద్యశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు సిబ్బంది తెలిపారు. శివరంలో సిబ్బంది దామర్ల సరళ , కౌతరపు పవన్ కుమార్, లక్ష్మీ చరణ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 104 సమస్యలపై జిల్లా డి ఎం హెచ్ ఓ కి వినతి



**చింతూరు డివిజన్ రిపోర్టర్ యర్రం కాశి.జనవరి 03 (అఖండ భూమి న్యూస్)** : పోలవరం జిల్లా చింతూరు లో 104 సమస్యలను వివరిస్తూ నూతన పోలవరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారిణి డాక్టర్ పి. సరిత కి చింతూరు 104 సిబ్బంది , చింతూరు డిప్యూటీ వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆఫీసు నందు వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలవరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని డాక్టర్ పి. సరిత , డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుల్లయ్య , 104 వాహన ఉపాధ్యకుడు కోట్ల పవన్ కుమార్ మరియు సభ్యుడు అల్లి మనోహర్ పాల్గొనారు.

## ప్యాపిలి పట్టణంలో కందులు కొనుగోలు సేకరణ కేంద్రం ప్రారంభించిన కోట్ల....



**డోన్ ప్రతినిధి గణేష, జనవరి 03 (అఖండభూమి న్యూస్ ):** ప్యాపిలి పట్టణంలో ఆధ్వర్యంలో ఏ.పీ. మార్క్‌ఫెడ్ నిర్వహించిన కందుల కొనుగోలు సేకరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రైతులు పండించిన కందులకు ప్రభుత్వం క్వింటాలుకు రూ. 8,000 మద్దతు ధరను ప్రకటించిందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ఉద్దేశంగా ఇటువంటి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

## ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.నాగముని గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నందికొట్కూరు మాల మహానాడు నాయకులు...



**నందికొట్కూరు జనవరి 03 (అఖండ భూమి న్యూస్)** : కర్నూల్ పట్టణంలోని ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి.నాగముని గారిని వారి ఆఫీసులో నందికొట్కూరు మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు పబ్బతి శివప్రసాద్ గారు, నలమల్ల పుల్లన్న,నాగరాజు,రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలతో కలిసిశ్రమదానం చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు....







**మోటకొండూర్ జనవరి 3. (అఖండభూమి న్యూస్):**పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో గల మూడు, నాలుగో వార్డులలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

## స్పెషల్ ఐటమ్ భారతదేశ హిందూ బంధువులు-ఐక్యం కండి







జైశ్రీరామ్ నామస్మరణతో మారుమోగిన చింతూరు.

ఆర్ ఎస్ ఎస్ వంద వసంతాలు పూర్తి కార్యక్రమం.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వజానంద సరస్వతిచిన్మయ.

గూగుల్ కంటే గొప్పది, సనాతన ధర్మం, హిందుత్వం.

హిందువులందరూ ఏకంకండి సనాతన ధర్మాన్ని కాపాడండి.నిననాధాల వెల్లువ

**చింతూరు డివిజన్ న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి ప్రత్యక కథనం .జనవరి 03 (అఖండ భూమి న్యూస్** : పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రం లోని స్థానికంగా ఉన్న శబరి ఒడ్డు క్రీడా మైదానంలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. సనాతన హిందు ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. అటువంటిహిందూ సమసమాజాన్ని చైతన్యవంతం చేసి, సమైఖ్యపరచి, మన సంఘటన ద్వారా విశ్వగురువుగా నిర్మాణంచేయాలనే లక్ష్యంతో.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఆర్.ఎస్.ఎస్. 1925 సంవత్సరం లొ ప్రారంభించబడినది. సంఘ ప్రయాణంలో 100 సంవత్సరాల నిరంతర కృషి, మన సఫల కార్యాన్ని గుర్తు చేసుకుంటూ భవిష్యత్సాధానా మార్గాన్ని కోరుకుంటూ, హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. ఈ హిందూ సమ్మేళనానికిహిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని హిందూ సంఘటనం ద్వారా మన ఐక్యతను, సమరసతను కాపాడుకోవడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త మాట్లాడుతూ శ్రీ పూజ్య స్వామిని పూర్వజానంద సరస్వతిచిన్మయ మిషన్, ఏలూరు–హైందవ చైతన్య మే భారత సంక్షేమం–భారత సంక్షేమమే లోక కళ్యాణంగడప లోపలే మన కులం – గడప దాటితే మనమంతా హిందూవులం హిందువుగా జీవించుదాం – హిందువునని గర్వించుదాం,మన కులాలు, ప్రాంతాలు, వృత్తులు, పార్టీలు వేరైపా మనమంతా హిందువులం అనే భావనతో కలిసిజీవించినప్పుడే మన దేశాన్ని, సంస్కృతిని, ఆలయాలను, అడబిడ్డలను మనం కాపాడుకోగలం. సనాతన ధర్మం అంటే మానవ మనుగడకు పునాది వేసిన ధర్మమని ఆనాటి నుంచి ఈనాటి వరకు మానవులు ఎలా మెలగాలో ఎలా అభివృద్ధి చెందాలో నేర్పిందని తెలిపారు. ఆంగ్లేయులు భారత ప్రజల బలాలను తగ్గించేందుకు, హిందూ ధర్మాన్ని అణచివేసేందుకు, ఎంతో శక్తిగల భారత ప్రజలను వారి అలవాట్లను భారత ప్రజలపై రుద్ది భారతదేశ ప్రజలను శక్తిహీనులుగా మార్చే ప్రయత్నం చేశారని అన్నారు. హైందవ చైతన్యమే భారత సంక్షేమం భారత సంక్షేమమే లోక కళ్యాణం అని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుల్లో అభివృద్ధి చెందేందుకు, జ్ఞాపకశక్తి పెంచుకునేందుకు ప్రస్తుత విద్యార్థులు చేస్తున్న తప్పులను మార్చుకునేందుకు తగిన సూచనలు చేశారు. రాత్రి 8 గంటలకల్లా నిద్రించి తెల్లవారుజామున 4 లేదా 5 గంటలకల్లా నిద్ర లేచి విద్యనభసించడం వల్ల ఉత్తమ ఫలితాలను సాధిస్తారని చెప్పారు. సనాతన ధర్మనుద్దేశికి పలువురు వక్తలు ప్రసంగించారు. అనంతరం చింతూరు బి సి కాలనికి చెందిన హరే శ్రీనివాస కోలాట కళా బృందం కోలాట కళా ప్రదర్శన చేశారు. అనంతరం గిరిజన మహిళలు తమ సంప్రదాయ రేలా రె రేలా నృత్య ప్రదర్శన చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో చింతూరు పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే కార్యక్రమ కమిటీని విచ్చేసినటువంటి వక్తల్ని సన్మానించారు. ఇంకార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా సహ్ కార్యవాహ్ గడ్డం రాంబాబు, కుంట చైతన్య స్కూల్ కరస్పాండెంట్ బొమారెడ్డి రమణి, కుంట గోపాల్ టీచర్, చింతూరు సంగ్ అధ్యక్షులు డా. పిబిజి గంగాధర ప్రసాద్,సవలం పద్మావతి, భద్రయ్య, జంపన్న, రామారావు, జంపన్న, కాశి, శివాజీ తదితరులు పాల్గొన్నారు. చింతూరు లో ఇంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ కార్యక్రమ సారధి అయిన డాక్టర్. గంగాధర్ హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు?







**శ్రీశైలం అకండ భూమి న్యూస్ జనవరి, 3 :** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగ పి. లక్ష్మీ తులసి మరియు వారి బృందం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం,శివాష్టకం, నమశ్శివాయతమే, శంభో మహాదేవ, జతిస్వరం, ఉమామహేశ్వరతాండవం తదితర గీతాలకు హర్షిత, శృతి, అలేఖ్య, శైలజ, దుర్గ, వసుధ, వేదశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైసీపీ కార్యకర్తలు అధైర్య పడవద్దు



ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.





**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ జనవరి 3):** కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన దళిత వైసిపి కార్యకర్త తిరగటి రాజాను పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసులు పెట్టి పోలీస్ స్టేషన్ కి పిలిపించి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ముద్రగడ గిరిబాబు శనివారం రాజా ఇంటికి వెళ్లి పరామర్శించడమే కాకుండా, జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు భయపడవద్దని వైసీపీ కార్యకర్తలకు పార్టీ అండతోపాటు, ముద్రగడ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అండ చూసుకొని ఇలాంటి వారిని భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని పోలీసులను ప్రశ్నించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, పోలీసులు ఒకరి పక్షానే ఉండకూడదని హితవు పలికారు.రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని పోలీసులు గుర్తించుకోవాలని గిరిబాబు అన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇలాంటి విషయాలకు అధైర్య పడవద్దని మీ వెనక నేనుంటానని ఇలాంటి విషయాలు ఏం జరిగినా నా దృష్టికి తీసుకురావాలని గిరిబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిబాబు వెంట ప్రత్తిపాడు మండలం వైసిపి అధ్యక్షులు రామిశెట్టి నాని,వైసిపి నాయకులు కొప్పన వెంకన్నబాబు, గిడుతూరి శ్రీరామ్, చెవల అర్జునుడు, షేక్ ఇస్మాయిల్, గొల్లపల్లి దొరబాబు, రామిశెట్టి దొరబాబు, గొనగాల అప్పలరాజు, రాసంశెట్టి రంగా, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు

# ఘనంగా సావిత్రిబాయి జయంతి



**మహబూబ్ నగర్ జనవరి 03 (అఖండ భూమి న్యూస్)** :తెలంగాణ చౌరస్తాలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కే శివన్న , ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన నాయకుడు పాతూరు రమేష్, ఎంబీసీ అధ్యక్షులు శేఖరా చారి ఉద్యమకారుడు జెక్క గోపాల్ గడ్డమీది గోపాల్ పాలమూరు లేబర్ సంఘం, తెలంగాణ రజక రిజర్వేషన్ల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి నాయి బ్రాహ్మణ సంఘం శేఖర్ రజక సంఘం అధ్యక్షులు పురుషోత్తం అధ్యక్షులు నర్సింలు పెంటయ్య, అనుప జంగయ్య ముదిరాజ్, లతా మోడ్రన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు సింగిరెడ్డి పరమేష్ బహుజన నాయకులు బీసీ విద్యార్థి సంఘం నాయకులు వెంకటేష్ జాంద్ర సంఘం మహేందర్, కాలే నరేందర్ ఎమ్మార్పీఎస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి పట్టణ అధ్యక్షులు ధర్మాపురం నాగరాజు ఉపాధ్యక్షులు కొండాపురం నరసింహ ఎమ్మార్పీఎస్ నాయకులు జయన్న, లింగం పెంటయ్య రజక సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు రాజారామ్ తదితరు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా లో పొరపాట్లను సవరించాలి....





**బిజెపి డిమాండ్...ఆలేరు జనవరి 3. (అఖండభూమి న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో ఓటర్ల జాబితా సవరణ కొరకు, 12వ వార్డులలో సంఖ్యాపరంగా ఉన్న తేడాలను సవరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు నందగంగేష్ మాట్లాడుతూ ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు మూడు వార్డులలో ఉండడం వలన అనేక ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. వెంటనే సరిచేసి, 5, ఆరు వార్డులలో ఉన్న ఓట్లు, ఆలేరు పట్టణం అంతట ఉండడంతో ఆ రెండు వార్డులు భవిష్యత్తులో అభివృద్ధికి దూరంగా ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, తునికి దశరథ, ఓబిసి పట్టణ అధ్యక్షులు సంపత్, పట్టణ ఉపాధ్యక్షులు సుక్క రాజు, సీనియర్ నాయకులు సముద్రాల శ్రీను, జంపాల శ్రీను, బడుగు జహంగీర్, పూల హనుమంతు, బీజని కొమురయ్య, పాశికంటి శ్రీను, యువ నాయకులు ఐలి సందీప్ గౌడ్, కంతుల శంకర్, పేరపు ఆనంద్, పాశికంటి సంపత్, కటకం వెంకటేష్, చింతకింది వినయ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు....